జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 03 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 148 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:04 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మోడీ స్వదేశీ వస్తు నినాదం

- ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి
- ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు

వారణాసి,ఆగస్ట్2(ప్రజాజ్యోతి): భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

మిగతా1 2లో..

## 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

**వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ**

వారణాసి,ఆగస్ట్2(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు

మిగతా 2లో..

# అందరి కళ్ళు ఆ స్థలం పైనే .. EPOSODE 3


# సేవా ముసుగులో వ్యాపారం

## నిబంధనలు పాతాలంలోకి

# కన్నెత్తి చూడని అధికారులు

- ప్రభుత్వం స్థలాలు పై బడా బా బుల నజర్
- మాయ మవుతున్న 72 సర్వే నెంబర్ స్థలం
- దాదాపు 400 ఎకరాలు అన్యాక్రాంతం
- అందరి కళ్ళు ఆ స్థలం పైనే
- శ్రీ సత్యసాయి విద్యావిహార్ కు కేటాయించిన స్థలం ఇతరుల కబ్జాలో
- పట్టించుకోని అధికారులు
- ఆదేశాలు ఉన్నా ఆధీనంలోకి తీసుకోవడానికి అధికారుల వెనుకంజ
- శ్రీ సత్యసాయి విద్యా విహార్ పేరుతో సాయి విద్యానికేతన్ కబ్జాలో భూమి
- అధికారుల వ్యవహారంపై రేకెత్తుతున్న అనేక అనుమానాలు!

**అన్ని రంగాలలో వెనుకబడిన అదిలాబాద్ జిల్లా ఇప్పుడిప్పు డే అభివృద్ధి లోకి అడుగు పె డుతోంది. జిల్లా కేంద్రం దిన ది నాన అభివృద్ధి చెందుతున్న త రుణంలో ఇక్కడి భూములకు పెద్ద ఎత్తున డిమాండ్ పెరుగు తోంది. ఈ మధ్యనే కేంద్ర ప్ర భు త్వం ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ తో పాటు ఆదిలాబాద్ టు ఆదిలాబాద్ టు వయా ఆర్మూర్ మీదుగా పటాన్ చేరు వరకు రైల్వేలైన్ మంజూరు చే సింది.ఆ పనులకు సైతం కదం తొక్కడంతో ఇక అందరి కళ్ళు అదిలాబాద్ పైనే పడ్డాయి. ఆ దిలాబాద్ భూముల పై పెద్ద ల నజర్ పడింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఫోర్ లైన్ జాతీయ రహదారి 44 ను పూర్తి చే సిం ది. దీనిని మళ్లీ కూడా సిక్స్ లై న్ జాతీయ రహదారిగా ని ర్మా ణం కొరకు పావులు కదుపు తోంది. స్థానిక నేతలు సైతం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెం చుతున్నారు. ఆదిలాబాద్ పా ర్లమెంట్ సభ్యుడు గోడం నగే ష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల శంకర్ లు పలుమార్లు కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పించారు.అన్ని రంగాలలో అభివృద్ధికి ఆస్కా రం ఉన్న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో భూములకు మంచి డిమాండ్ పెరిగింది. వేలాది కోట్ల రూపాయల ధరలు పలు కుతున్నాయి. అయితే ఇప్పుడే తక్కువ ధర ఉన్నప్పుడే భూ ములను దక్కించుకోవాలన్నా తపనతో బడాబాబులు పా వులు కదుపు తున్నారు. ము ఖ్యంగా ప్రభుత్వ స్థలాలపై దృ ష్టి సారించారు. ఎక్కడ దొరికి నా అక్కడ ప్రభుత్వ స్థలాన్ని ఆ ధీనంలోకి తీసుకోవాలనే పట్టుదలతో కదం తొక్కుతు న్నారు.**



ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు2, (ప్రజా జ్యోతి)
అధికారుల అండ దం డలు తీసుకొని ఆ విలువైన భూముల పై దృష్టి సారించా రు. ఇదివరకే సేవా ముసుగు లో, స్వచ్ఛంద సంస్థల ముసుగులో, పేదల ముసుగులో వం దలాది ప్రభుత్వ భూములు అన్యాక్రాంత మయ్యాయి. అ నేక మంది అధికారులు ప్రభు త్వ భూములను అప్పనంగా దారా దత్తం చేశారు. అందిన కాడికి దండు కొని, వారికి న చ్చిన రీతిలో పెద్ద మొత్తంలో ముడుపులు స్వీకరించి ప్రభు త్వ భూములను పంచిపెట్టా రు. ఇందులో భాగంగా ప్రస్తు తం వివాద స్పదంగా ఉన్న ఆ దిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలం బట్టి సావర్గాం

మిగతా 2 లో..

## సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే

# సాధ్యం

## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్

- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్2(ప్రజాజ్యోతి): దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు.

మిగతా 12 లో..



## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

- బీజేపీకి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
- రిగ్గింగ్ ఆధారాలు మావద్ద ఉన్నాయి
- తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
- అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్

న్యూఢిల్లీ,ఆగస్ట్2(ప్రజాజ్యోతి): మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు.

మిగతా 2 లో..

## ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ

**తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్,ఆగస్ట్2(ప్రజాజ్యోతి): ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా విధానం లేకపోవడం వల్ల పట్టణ ప్రాంతాల్లోని యువత పెడదోవ పడుతు న్నారని, క్రీడలను ప్రోత్సహించక పోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం

మిగతా 2 లో..

## బీసీ రిజర్వేషన్ల పేరుతో

# కాంగ్రెస్ డ్రామాలు

- 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు
- ముస్లిం రిజర్వేషన్లతో బీసీల కోటాకు గండి
- కేంద్రం, బీజేపీలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం
- ఎంతమంది బీసీలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
- ఇందిరాపార్క్ వద్ద సభలో బీజేపీ నేతల డిమాండ్

హైదరాబాద్,ఆగస్ట్2(ప్రజాజ్యోతి): రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ

మిగతా 12 లో..



## అత్యారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

బెంగళూరు,ఆగస్ట్2(ప్రజాజ్యోతి): ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు- రూ.10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన

మిగతా 2 లో..

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ

**చెరువులు, కుంటల పరిరక్షణపై చర్చించిన కమిషన్**

హైదరాబాద్,ఆగస్ట్2(ప్రజాజ్యోతి): రాష్ట్ర సచివాలయంలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ-అయ్యింది. ఈ భేటీ-లో కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి వున్నారు. ఇప్పటి వరకు రైతు కమిషన్ చేసిన కార్యక్రమాలను వివరించడంతో పాటు- రాష్ట్రంలో చెరువులు,

మిగతా 2 లో..

## రిజిస్ట్రేషన్ శాఖలో మరో అడుగు

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ
- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ భవనాలు
- గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,ఆగస్ట్2(ప్రజాజ్యోతి): ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడంతో పాటు- కార్పోరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


మిగతా 2 లో..

# సంపాదకీయం

## ఎదురుదాడితో.. అక్రమాలను దాచలేము !

ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధకారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది. ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్రెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది. అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్న తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది. రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ది పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్




మొదటిపేజీ తరువాయి..

భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు. ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు.

# అందరి కళ్ళు ఆ స్థలం పైనే ..

మొదటిపేజీ తరువాయి..

గ్రామ శివారులో ఉన్న 72 సర్వే నంబర్ స్థలం పైనే అంద రి కళ్ళు కేంద్రీకృతమై ఉన్నా యి. ముఖ్యంగా పెద్దల కన్ను బాగా ఉంది. దాదాపు 4వంద ల ఎకరాల్లో ఉన్న ఈ సర్వే నం బర్ స్థలంను కొద్ది కొద్దిగా బడా బాబులు ఆక్రమించు కున్నా రు. చాలా మంది చేతుల్లోకి వె ళ్లింది. ఉ న్న అతి కొద్ది స్థలంను సైతం నొక్కే సేందుకు కూడా ప్ర యత్నాలు ముమ్మరంగా సా గుతున్నాయి. ఈ స్థ లం స్వాధీ నం కొరకు అనేక కుట్రలు ప న్నుతున్నారు. ప్రభుత్వ ఆధీ నంలో ఉన్న ఈ స్థలంను దశల వారిగా భూ బకాసురులు నొ క్కేస్తునే ఉన్నారు. సొసైటీ ల పేరుతో అనేక మంది పెద్దలు ఇందులో వందల ఎకరాల స్థ లంను తమ కబంద హస్తా ల్లో కి తీసుకున్నారు. అనేక మంది సొసైటీల పేరుతో, పేదరైతుల పేరుతో ప్రభుత్వంకు దరఖా స్తులు చేసుకుని, అధికారుల అండదండలుతో పట్టాలు చే సుకున్నారు. కొందరైతే ఈ స్థ లం మాదీ అంటూ ఇళ్లను సై తం నిర్మించుకున్నారు. గతం లో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసు కొచ్చిన ధరణి పోర్టల్ లో ఉన్న లోసుగులను ఆసరాగా చేసు కొని అధికారులకు అంతో ఇం తో ముట్ట జెప్పి నకిలీ



పత్రాలు సృష్టించి, అధికారులను తప్పు దోవ పట్టించి తమ పేరు పై రిజి స్ట్రేషన్ చేసుకున్నారు. మరికొం దరు సొసైటీల పేరుతో ప్రభు త్వం నుంచి ఆ స్థలం ను అతి తక్కువ ధరకు తీసుకుని అధి కారులను బుకాయించి పట్టా లు చేసుకొని ఇళ్ల స్థలాలు గా మార్చి విక్రయిస్తున్నారు. ప్రస్తు తం ఈ స్థలంకు అదిక డిమాం డ్ ఉంది. ప్రభుత్వం అనేక ప్ర భుత్వ కార్యాలయాలను ఈ స్థలంలోని నిర్మిస్తోంది. ప్రస్తుతం నూతన కలెక్టరేట్ భవనం కూ డా ఈ స్థలంలోనే నిర్మిత మవు తోంది. ఇందులో దాదాపు 25 లక్షల నుంచి 50 లక్షలకు ఒక ప్లాటు చొప్పున విక్రయిస్తున్నా రు. అయితే ఈ స్థలంకు అధిక డిమాండ్ ఉండడంతో పెద్దల కన్ను పడింది. ఈ భూములు కోట్లాది రూపాయల, విలువ ప లుకుతున్నాయి. చాలా మంది పెద్దలు ఈ భూమి పై నజర్ పె ట్టారు. దీనిని ఎలాగూ తమ క బందహస్తాల్లోకి తీసుకోవాలని పోటీ పడుతున్నారు. ఇది వర కే అనేక మంది ఈ స్థలం పై న కిలీ పత్రాలు సృష్టించి రిజి స్ట్రే షన్ చేసుకున్న ఘటనలు కూ డా కొన్ని వెలుగులోకి వచ్చా యి. కొందరు నాయకులు కటక టాల పాలుకూడా అయ్యారు. మరి కొందరు ఇందులో పట్టా లు చేసుకున్న నకిలీలు కోర్టు స్టే లతో కొనసాగుతున్నారు.

**మాయమవుతన్న పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి సేవా స మితికి కేటాయిం చినస్థలం**

శ్రీ శ్రీ భగవాన్ పుట్టపర్తి సత్య సాయి సేవా సమితి వారు స త్యసాయి ఆర్గనైజేషన్ పేరుతో విద్యా సంస్థను నెల కొల్పేందు కు ప్రభుత్వానికి స్థలం కోసం 1996 లో ప్రభుత్వానికి దర ఖాస్తు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ ప్ర ముఖ వైద్యుడు ఆ సేవా సమి తి కి అధ్యక్షుడి హోదాలో ప్రభు త్వానికి విద్యావిహార్ నెల కొ ల్పడాని కి దరఖాస్తు చేశారు. అయితే ప్రభుత్వం బట్టి సావర్ గాం శివారులోని 72 సర్వే నం బర్ లో 13.31 ఎకరముల స్థ లమును సత్యసాయి ఆర్గనైజే షన్ వారికి విద్యా సంస్థను నెల కొల్పేందుకు ప్రభుత్వం కేటా యించింది. దాదాపు 40 నుం చి 50 ఎకరాలు స్థలం అవసర మని వారు దరఖాస్తు చేసుకో గా అందులో నుండి కేవలం 13.31ఎకరములు మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. అది కూడా పలు షరుతులు, నిబంధనలు విధించి ఆ భూమి ని కేటాయించింది. 50 శాతం మంది పేదలకు ఇందులో ఉచి త విద్యను అందించాలని, అ న్ని వసతులతో కూడిన పక్కా భవనాన్ని నిర్మించాలని,స్వ లా బా ప్రేక్షకు ఉ పయోగించరాద ని, దీనికి పదివేల రూపాయ లు చొప్పున ఎకరానికి ప్రభు త్వంకు రాయల్టీ చెల్లించాలని, నిబంధనలు విధించి కాల పరి మితిని సూచిస్తూ ప్రభుత్వం ఉ త్తర్వులు జారీ చేసింది. దీంతో సత్యసాయి అర్గనైజేషన్ అనే సంస్థను ఏర్పాటు చేసి దానికి స్థానిక ఓ ప్రముఖ వైద్యుడు డా క్టర్ ప్రకాష్ చైర్మన్ హోదాలో సత్యసాయి విద్యా విహార్ పే రుతో ఒక ట్రస్ట్ ని ఏర్పాటు చే శారు. అయితే ఆ ట్రస్టు ముసు గులో అతి చాకచక్యంగా వ్యవ హారించి ఆ ప్రముఖ వైద్యుడు 1997 ఫిబ్రవరి 4న తన కు టుంబ సభ్యులతో కూడిన శ్రీ సత్యసాయి విద్యా విహార్ పే రుతో ట్రస్టును ఏర్పాటు చేశా రు. అంతే కాదు ప్రభుత్వం వి ధించిన నిబంధనలను అనుస రించి రూ 10 వేల చొప్పున ఎ కరానికి చాలాన్ రూపంలో ప్ర భుత్వానికి చెల్లిం చారు. మొ త్తం 1,37,750 వేల రూపాయ లను ప్ర భుత్వానికి చాలానా రూపంలో చెల్లించారు. దీంతో అప్పటి జిల్లా కలెక్టర్ 13.31 ఎకరాలు స్థలంను సత్యసాయి ఆర్గనై జేషన్ సంస్థకు కేటాయిం చారు. 1999 జులై 31న పదివే ల రూపాయల ఎకరానికి చొ ప్పున ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూ ట్ ఫర్ సత్యసాయి విద్యా వి హార ఆర్గనైజేషన్ కు కేటాయి స్తూ ఉ త్తర్వులు జారీ చేశారు. అయితే శ్రీ సత్యసాయి సేవాస మితి ఆర్గనై జేషన్ ఆది లాబా ద్ చైర్మన్ గా కొనసాగుతున్న డాక్టర్ ప్రకాష్ 16-2- 1999లో మళ్లీ దరఖాస్తు చేసుకో గా అ ప్పటి ప్రభుత్వం జీవో ఎం ఎస్ 602 ప్రకారం తేదీ 31-7 -19 9 9 లో 13.31 ఎకరాల స్థలం ను పదివేల రూపాయలకు ఎక రానికి చొప్పున పలు నిబం ధ నలు ప్రకారం కేటాయించింది. సత్యసాయి సేవా సమితి ఆర్గ నైజేషన్ కు 13.31 ఎకరాలు స్థలం కేటాయిస్తూ అధికారు లు ఉత్తర్వులు జారీచేశారు. అయితే పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితికి ఎ లాంటి సంబంధం లేని శ్రీ సత్య సాయి విద్యాని కేతన్ పేరుతో ప్రముఖ వైద్యుడు ఆ స్థలం ను రిజిస్ట్రేషన్ చేయించుకున్నార ని, ఆస్థలంను సత్యసాయి వి ద్యా విహార్ కు అప్పగించాల ని 2011లో అప్పటి కలెక్టర్ తో పాటు రాష్ట్ర రెవెన్యూ కమిష నర్ కు సైతం ఫిర్యాదులు చేశా రు. అప్పటికి ఆ పాఠశాలకు సంబంధించిన భవనాన్ని ని ర్మించలేకపోయారు. దీంతో ప్ర భుత్వం రెండు నెలలు గడువు విధించడం తో గడువులోపు బిల్డింగ్ నిర్మించక పోవడం వల్ల ప్రభుత్వం నోటీసులు జారీ చే సింది. దీంతో చక చక అక్కడ బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు. కా నీ నిబంధనల మేరకు 50 శా తం మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే నిబంధనను పాటించలేదు. దీంతో ట్రస్ట్ కు చెందిన కొందరు మళ్లీ ప్రభుత్వానికి ఫిర్యాదు చే శారు. ఆ స్థలం శ్రీ సత్యసాయి విద్యా విహారకు చెందిందని, అ యితే ప్రముఖ వైద్యుడు తన కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేష న్ చేయించుకున్నారని దానిని తాను ఆక్రమించుకునే కుట్రలో ఉన్నారని, ప్రభుత్వం విధించి న నిబంధనలు ఏమాత్రం పా టించడం లేదని, రాష్ట్ర ప్రభు త్వానికి ఫిర్యాదు చేశారు. దీం తో విచారణ జరిపిన అధి కా రులు రాష్ట్ర రెవెన్యూ శాఖ నుంచి ఆ భూమిని ప్రభుత్వం సత్యసాయి విద్యాని కేతన్ పే రిట చేసుకున్న రిజిస్ట్రేషన్ ను రద్దు చేస్తూ తమ ఆధీనం లోకి తీసుకోవాలని కలెక్టర్ కు, సీసీ ఎల్ నుంచి ఆదేశాలు జారీ అ య్యాయి. ప్రభుత్వం ఆ భూమి ని ఆధీనంలోకి తీసుకు నేందు కు ప్రయత్నాలు కావడంతో అ ప్పుడే సత్యసాయి విద్యావి హా ర్ కు కేటాయించిన స్థలంలో స త్యసాయి విద్యాని కేతన్ పే రు తో ఒక పాఠశాల భవనంను నిర్మించారు. శ్రీ సత్యసాయి వి ద్యా విహార్ కు కేటాయించిన స్థలమును ప్రముఖ వైద్యుడు పేరు మార్పు చేసి విద్యాని కేత న్ గా అధికారులను తప్పు దో వ పట్టించి రిజిస్ట్రేషన్ చేయిం చుకుని పాఠశాల నిర్మించారని ఆ ప్రముఖ వైద్యునికి ప్రస్తుతం అందులో నిర్మించిన పాఠశాల కు, శ్రీ సత్య సాయి విద్యావిహా ర్ కు ఎలాంటి సంబంధం లేద ని, దానిని వెంటనే ప్రభుత్వం తన కస్టడీ లోకి తీసుకొని స త్యసాయి విద్యావిహార్ కు అ ప్పగించాలని, సిసిఎల్ కు అ ప్పట్లో వినతి పత్రం సమర్పిం చారు. ఈ మేరకు ప్రభుత్వం వి చారణ జరిపి జుమ్మా పత్రిక ద్వారా 2-1- 2014 లో ఆస్థలం ను తమ ఆధీనంలోకి తీసుకుం ది. ప్రభుత్వం ఆధీనంలో తీసు కున్న దృష్ట్యా సత్యసాయి వి ద్యాని కేతన్ ను నెలకొల్పిన ప్ర ముఖ వైద్యుడు డాక్టర్ ప్రకాష్ దాని పై హైకోర్టు నుండి స్టేటీసు క వచ్చి ఆ పాఠశాలను ఇత రులకు అద్దెకు ఇచ్చారు. మొ దట ప్రభుత్వం సొంత లాభా పే క్షకు ఆ స్థలం వాడుకో రాదని, కేవలం సేవ కోసం వాడుకో వా లని, 50 % విద్యార్థులకు ఉచి త విద్యను అందించాలని, త దితర నిబంధనలు తుంగలో తొక్కి స్థలంను వ్యాపారానికి ఉపయోగించడం కలకలం రే పుతోంది. ప్రముఖ ఓ రాజకీయ నాయకుడు ఈ పాఠశాలను ఆ ప్రముఖ వైద్యుని వద్ద అద్దెకు తీసుకొని కొన సాగిస్తున్నారు. ఈ స్థలంను సొంతం చేసుకోవ డానికి అనేక ప్రయత్నాలు చేసి నప్పటికీ ఆయన ప్రయత్నాలు బెడిసి కొ ట్టాయి. సత్యసాయి విద్యాని కేతన్ ను వెంటనే ఖా ళీ చేయాలని, ప్రభుత్వం ఈ స్థ లమును తమ ఆధీనంలోకి తీ సుకుందని పేర్కొంటూ దానికి 2020లో మావల మండలం ఎ మ్మార్వో ఆ పాఠశాల యజమా న్యానికి నోటీసులు జారీ చేశా రు. అయిన ప్పటికీ ప్రభుత్వం ఆ స్థలంను తమ కస్టడీలోకి ఇంతవరకు తీసుకోలేక పో యింది. ప్రస్తుతం ఆ పాఠశాల ను ఇతరులు అద్దెకు తీసుకొని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ స్థలమును తమ ఆధీనంలోకి తీసుకొని ఇతర ప్ర భుత్వ కార్యాలయాలకు కానీ, కళాశాలలకు కానీ కేటాయిం చాలని స్థానికులు కోరుతున్నా రు.

**బెడిసి కొట్టిన నేతల ప్రయత్నా లు**

బట్టిసావర్ గాం శివారం లోని 72 సర్వే నంబర్ లో ఉన్న శ్రీ స త్యసాయి విద్యా విహార్ కు కే టాయించిన 13. 31 ఎకరాలు స్థలంను నొక్కేసేందుకు అనేక మంది నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ స్థలం నుంచి జాతీయ రహదారి 44 నిర్మాణ పనులు జరగడం తో అందులో కొద్దిగా స్థలం జా తీ య రహదారికి పోగా ప్రస్తుతం అక్కడ మిగిలింది 13 ఎకరా లు మాత్రమే. ఈ స్థలంను నొ క్కేయడానికి అనేక మంది నేత లు తీవ్ర ప్రయత్నాలు జరుపు తున్నట్లు తెలుస్తోంది. ఈ స్థ లం నుండి జాతీయ రహదారి నిర్మాణం కావడం వల్ల ప్ర స్తు తం ఆ స్థలం ధర కోట్లాది రూ పాయలు పలుకుతుంది. నేత లు చేసిన ఆ ప్రయత్నాలు బెడి సి కొట్టాయి. గతంలో మంత్రిగా కొనసాగిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు చిలు కూరి రామ చంద్రారెడ్డి ఈ స్థలంను ఎట్టి పరిస్థితుల్లో తన అధీనం లోకి తీసుకోవాలని తీవ్ర ప్రయ త్నాలు జరిపి విఫలమైనట్లు తెలిసింది. ఆ తర్వాత వచ్చిన ఎమ్మెల్యే వా మన్ రెడ్డి, ఆ తర్వాత వచ్చిన జోగు రామన్నల కన్ను కూడా ఈ స్థలం పై పడ్డట్లు తెలిసింది. వారు తమ ఆధీనంలోకి తీసు కోవడానికి అనేక ప్రయత్నాలు జరిపారు. అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదు. అ యితే ప్రస్తుతం కొందరు బిజెపి నాయకులు కూడా ఈ స్థలం ను నొక్కేయడానికి ప్రయత్నా లు చేసినట్లు తెలుస్తోంది. ఇం దులో భాగంగానే ఇటీవల ఒక బీజేపీ నాయకుడు ఈ స్థలము ను తన ఆధీనంలోకి తీసుకోవ డానికి నకిలీ ధ్రువపత్రాలు సృ ష్టించి స్థలమును కబ్జా చేసేం దుకు ప్రయత్నాలు జరిపినట్లు సమాచారం. పలుగు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ ల నా యకులతోపాటు పలువురు ప్ర ముఖ వ్యాపారులు కూడా ఈ స్థలంను నొక్కేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలు స్తోంది.

**ప్రభుత్వ స్థలం లేక వెనక్కి మ ళ్ళిన ప్రభుత్వ కళాశాలలు**

అన్ని రంగాలలో అభివృద్ధి చెం దుతున్న ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో నెలకొల్పేందుకు ప్ర భు త్వం పలు కళాశాల లను మంజూరు చేసింది. అ యితే ఇక్కడ ప్రభుత్వ స్థలం లేకపోవ దం వల్ల అవి వెనక్కి మళ్ళీ పో తున్నాయి. ఇదివరకే జేఎన్టీ యూ ఇంజనీరింగ్ కళాశాల, గిరిజన యూనివర్సిటీ కళాశా లలు మరికొన్ని యూనివర్సిటీ లు వెనక్కి మళ్ళీ పోయాయి. ఇలా మరికొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా వెనక్కి మళ్ళీ పోయినట్టు తెలుస్తోంది. ప్రభు త్వం సలాలు కేటాయిస్తే అనేక పరిశ్రమలు కూడా వచ్చే అవ కాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇటీవలే ఎయిర్ పోర్టును సై తం ఆదిలాబాద్ లో మంజూ రు చేసింది. అదిలాబాద్ నుం డి వయా ఆర్మూర్ మీదు గా పటాన్ చేరు వరకు రైలు మా ర్గం మంజూరు చేసింది. దాని పనులు కూడా త్వరలోనే ప్రా రంభమయ్యే అవకాశాలు కని పిస్తున్నాయి. దీనితో ఈ పను లు ప్రారంభమైతే అదిలాబాద్ భూములకు మరింత డిమాం డ్ పెరిగే అవకాశం ఉంది. అనే క పరిశ్రమలు వచ్చే అవకాశా లు ఉన్నాయి. అయితే ప్రభు త్వ స్థలాలను కబ్జా చేసుకునేం దుకు అనేకమంది తీవ్ర ప్రయ త్నాలు జరుపుతున్నారు. అద్దె రూపంలో తమ ధినంలోకి తీ సుకొని నకిలీ పత్రాలు సృష్టించి వాటిని రిజిస్ట్రేషన్ చేసుకు నేం దుకు విశ్వ ప్రయత్నాలు చేస్తు న్నారు. అద్దె రూపంలో తీసుకొ ని వాటిని నొక్కేసేందుకు ప్ర యత్నిస్తున్నారు.

**కన్నెత్తి చూడని అధికారులు:**

ప్రభుత్వ భూమిని అతి తక్కు వ ధరకు కేటాయించి చేతులు దులుపుకున్న అధికారులు ఇ ప్పుడు అటు వైపు కన్నెత్తి కూ డా చూడడం లేదు. ఈ స్థలంపై అనేకమార్లు ఫిర్యాదులు వెళ్లి న ప్పటికీ ఇప్పటివరకు అటు వైపు చర్యలు తీసుకున్న దాఖ లాలు కనిపించడం లేదు.
72 సర్వే నంబర్లు దాదాపు 13 ఎక రాల స్థలం అన్యాక్రాంత మవు తున్నప్పటికీ దానిని అధి కారు లు ఏమాత్రం పట్టించుకోక పో వడం పట్ల అనుమానాలు వ్య క్తం అవుతున్నాయి. కోట్లాది రూపాయలు విలువ గలిగిన ఆ స్థలం ను కొందరు భూ బకా సురులు కబ్జా చేసుకునే ప్రయ త్నాలు జరుపుతున్నా ప్రభు త్వం దానిని ఆధీనంలోకి తీసు కోకుండా అధికారులు ఉధాసీ నత ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం ఆ స్థలం ప్రైవేట్ వ్యక్తుల చేతి లోనే ఉంది.

## ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం.. క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని.. యువతకు దశ దిశా లేకపోవడం బాధాకరమని అన్నారు. వ్యసనాల రూపంలో మనవైపు వేగంగా ప్రమాదం దూసుకొస్తుందని అన్నారు. ఓ విధానం లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని.. అందుకే నూతన క్రీడావిధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పై స్పోర్ట్స్ చాప్టర్ పెడతామని అన్నారు. 1956లో ఫుట్ బాల్ టీంలో మనవాళ్ళు 9 మంది ఉండేవారని.. క్రీడల్లో హైదరాబాద్ కు మంచి పేరు ఉండేదని అన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించినవారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగం ఇస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడా నైపుణ్యానికి కొదవ లేదని అన్నారు. ఇప్పుడు స్టేడియంలు ఫంక్షన్ హాల్స్ గా మారాయని అన్నారు. ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం సిగ్గు అనిపిస్తోందని అన్నారు. మనకంటే చాలా




చిన్న దేశాలు క్రీడల్లో రాణిస్తున్నాయని అన్నారు. ఇటీ-వల సౌత్ కొరియాను సందర్శించామని.. అక్కడ స్పోర్ట్స్ వర్సిటీలో చదివినోళ్లే గోల్డ్ మెడల్స్ కొట్టారని అన్నారు. చైతన్యానికి పోరాటానికి మారుపేరైన తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేసిన యువత నేడు దశ దిశా లేకుండా.. ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల వ్యసనాల వైపు వేగంగా ప్రయాణిస్తున్నారని అన్నారు. పోరాట స్ఫూర్తి, చైతన్యం ఉన్న ఈ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, దేశానికి గొప్ప పేరు తేవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రానికి క్రీడావిధానం ఉండాలని, క్రీడా విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, క్రీడాకారుల స్ఫూర్తిని పెంచాలని పబ్లిక్ ప్రైవేట్ ప్నార్టర్ షిప్ తో నూతన క్రీడా విధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు.

## మోడీ స్వదేశీ వస్తు నినాదం

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు.

## 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు.

## అత్యారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

మొదటిపేజీ తరువాయి..

న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర ఠాణాలో ప్రజ్వల్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

కుంటల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై మంత్రికి కమిషన్ సూచనలు చేసింది. మైనర్ ఇరిగేషన్ కింద ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణకు వెంటనే నీటి నిర్వహణ కమిటీ-లను ఏర్పాటు-చేయాలనీ చెప్పింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా నీటి సంఘాలు వున్న అంశాన్ని గుర్తుచేసింది. గ్రామీణ స్థాయిలో రైతులు సంఘటితమై చెరువులను కాపాడుకునే వారని, ఐతే గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో ఉన్న చెరువులు కుంటలు అన్యాక్రాంతమయ్యాయని వివరించింది. కొన్ని చోట్ల కబ్జాదారులు ఆక్రమించి లే ఔట్లు- వేయడం, వాటర్ బాడీస్ కు వచ్చే క్యాచ్ మెంట్ ఏరియాల్లో భారీగా కాల్వలు దెబ్బతినడం, మాయమవడం జరిగాయని వివరించింది.

# రిజిస్ట్రేషన్ శాఖలో మరో అడుగు

మొదటిపేజీ తరువాయి..

ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టు-కొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టు-కొని ఒకే చోట ఇంటిగ్రే-టె-డ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలిపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రే-టె-డ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటు-ందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం



**ఖానాపూర్ ఆగస్టు 2 (ప్రజాజ్యోతి) :** పెంబి మండలంలోని బావాపూర్, సింగపూర్, రాజుర గ్రామాల్లో బ్యాంకు అధికారులు శనివారం రైతులకు వ్యవసాయ సంబంధిత పథకాలపై అవగాహన కలిగేలా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించి పంట రుణాలకు సంబంధించి వివరాలన్నింటిని రైతులకు అర్థమయ్యేలా వివరించారు. ఖానాపూర్, పెంబి పరిసర ప్రాంతాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి సహకారం అందిస్తామని లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజరు నరసింహారెడ్డి, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖానాపూర్‌లో జనహిత పాదయాత్ర

### పాల్గొననున్న ఏఐసిసి సభ్యులు తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్



**ఖానాపూర్ ఆగస్టు 2(ప్రజాజ్యోతి) :** ఏఐసీసీ సభ్యురాలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో నేడు జరగనుంది ఈ కార్యక్రమానికి తెలంగాణ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్గౌడ్ ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెడ్మ బొజ్జు పరిశీలకులు వెంబడి రాజేశ్వర్ రామ్ భూపాల్‌తో పాటు పలువురు సాయంత్రం ఐదు గంటలకు ఖానాపూర్ మండలంలోని బాధను కుర్తి మీదుగా మస్కాపూర్ గ్రామంలో పాదయాత్రగా ప్రవేశించి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ రాత్రి 7:00 శివాజీ చౌక్ 7:20 శాంతినగర్ 7:40 నిమిషాలకు రాజీవ్ గాంధీ చౌక్ 8 గంటలకు ఎన్టీఆర్ చౌక్ 8:15నిమిషాలకు తెలంగాణ చౌకు 8:30 గంటలకు పాదయాత్ర చేసుకుంటూ 9:30 గంటలకు జెకె ఫంక్షనాల్లో నైట్ ఆల్ట్ బస చేస్తారని నిర్వాహకులు తెలిపారు. 4న శ్రమదానం సమావేశాలు జ నాలుగో తేదీ జనహిత కార్యక్రమాల్లో భాగంగా ఉదయం శ్రమదానం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో నటరాజ మీనాక్షితో పాటు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు ఖానాపూర్ కొత్త బస్టాండ్,పాత బస్టాండ్,ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాల్లో సమాధానం చేసి 9 గంటలకు బాలికల ఉన్నత పాఠశాల లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ఉదయం 10 గంటలకు జెకే ఫంక్షన్ హాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

## రుచికరమైన భోజనం అందించాలి - డిఎల్‌పిఓ ప్రభాకర్



**నార్నూర్ ఆగస్టు 02(ప్రజాజ్యోతి) :** రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని డి ఎల్ పి ఓ ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని ముక్తాపూర్ మండల ప్రజా పరిషత్ పాఠశాల తనిఖీ చేశారు,విద్యార్థుల రిజిస్టర్ ఉపాధ్యాయుల రిజిస్టర్ పరిశీలించారు ముసలోదిన్ ఉపాధ్యాయుడు రాకపోవడంతో ఐటిడిఎపిఓ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు ప్రతిరోజు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని అన్నారు మధ్యాహ్న భోజనం సరిగా లేకపోవడం అసంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థుల సంఖ్య పెంచాలని ఆయన వెంట మండల విద్యాధికారి పవర్ కవిత ఉపాధ్యాయుడు శ్రీనివాస్ పంచాయతి కార్యదర్శి శేఖర్ ఉన్నారు

## ఖాన్ ఖా ఏ సుఫియా దర్గా విద్యుత్ సరఫరాకు సహకరించగలరు



**బెల్లంపల్లి, ఆగస్టు 02(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలం రేపల్లెవాడ గ్రామ సమీపంలో ఉన్న ఖాన్ ఖా ఏ సుఫియా గత 25 సంవత్సరాల నుండి భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారని కానీ విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఖాన్ ఖా ఏ సుఫియా అధ్యక్షుడు సుఫీ సమీ ఖాద్రీ, ఉపాధ్యక్షుడు అబ్బు సాధ్, జాయింట్ సెక్రెటరీ రాహుఫ్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ, ముస్లిం భేదం లేకుండా దూర ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారని విద్యుత్ లేకపోవడంతో భక్తులు ఇక్కడ బస చేయడానికి వీలు లేకపోవడం తో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. విద్యుత్ కోసం మండల విద్యుత్ అధికారులని సంప్రదిస్తే దాదాపు 2 లక్షల రూపాయల ఖర్చు వస్తుందని తెలియజేసారు. అంత స్తోమత ఖాన్ ఖా ఏ సుఫియా అసోసియేషన్ కి లేనందున భక్తులు మరియు అధికారులు, నాయకులు ఫోన్ పే మరియు గూగుల్ పే నెంబర్ 9441617622 కు మీకు తోచిన ఆర్థిక సహాయం చేసి దర్గా విద్యుత్ సరఫరా కి సహకరించగలరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖాన్ ఖా ఏ సుఫియా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## పని దినాల్లో కనిపించని ఆయుశాఖ డాక్టర్



**బెల్లంపల్లి,ఆగస్టు 02(ప్రజాజ్యోతి) :** కన్నెపల్లి మండల కేంద్రంలోని ఆయుశాఖ ఆరోగ్య సంస్థ కేంద్రంలో పని దినాల్లో డాక్టర్ జిలకర సంజయ్ కుమార్ కనిపించడం లేదు. సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో డాక్టర్ అందుబాటులో లేకుండా తన ప్రైవేట్ క్లినిక్ లో ఉంటున్నాడని కొందరు రోగులు ఆరోపిస్తున్నారు. గురు, శుక్ర, శని వారాల్లో డాక్టర్ తప్పనిసరిగా ఉండాలని, వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజా పాలనలోప్రతి ఇంటికి సంక్షేమ పథకం

- ప్రజా ప్రభుత్వంపై ఎమ్మెల్యే అవాకలు చేవాకులు మాను కోవాలి - నిధులు తెచ్చేది మేమే పథకాలు ఇచ్చేది మేమే
- మా కృషి వల్లే నియోజకవర్గా నికి నిధులు - అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య





**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 2, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలోనే 10 సంవత్సరాల అ భివృద్ధి బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిందని, కెసిఆర్ చేసిన ధ్వంసాన్ని పూడ్చగలి గామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లె పూల నర్సయ్య అన్నారు. బోథ్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య మాట్లాడారు. పది సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా ఉంచిన బిఆర్ఎస్ పార్టీ పాలన కంటే 18 నెలల్లో ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ప్రజా పాలన బాగుందని, నియోజకవర్గ ప్రజలు చెబు తున్నారని, ఎన్నడు లేని విధం గా ప్రజల అవసరాలు తీర్చే వి ధంగా పొలంబాట, సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఆర్ అండ్ బి, పం చాయతీరాజ్ శాఖ ఆధ్వర్యం లో బీటీ రోడ్లు, పోడు భూము ల, ఆదివాసుల వ్యవసాయ స హకారం కై సోలార్ మోటార్ పంప్ సెట్ లు, ఉచిత బస్సు ప్ర యాణం, నూతన రేషన్ కార్డులు, భూభారతి చట్టం, ఎస్సీ ఎస్టీ సభ్యుల ద్వారా నిధులు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలకు పక్కాభ వనాలు మంజూరు చేస్తుందని, నియోజకవర్గానికి వచ్చే ప్రతి పైసా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దేనని, కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తామే తెచ్చామని దంబికాలు పలుకుతున్నారని, ఈ విష యాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు.నియోజకవర్గంలో అన్ని మండలాలను సమానం గా చూడటం లేదని కొన్ని మం డలాలపై వివక్ష చూపెడుతున్నారని ఇకపై అన్ని గ్రామాల కు, అన్ని మండలాలకు సమ న్యాయం జరిగే విధంగా ప్రభు త్వ పథకాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, బోత్ బ్లాక్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాం డురంగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, నేరడిగొండ మం డల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హీర సింగ్,షేక్ అబూద్, సద్దాం, గాజుల అశోక్, కిషన్, సీనియర్ నాయకులు శివుడు, యూసుఫ్, తదితరులు పా ల్గొన్నారు.

# నేరాల నిరోధానికి సిసి కేమరాలు

### మత్తు పదార్థాలతో అనర్థాలు ఎస్పీ జానకి శర్మిల







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 2, (ప్రజాజ్యోతి) :** నేరాలను అదుపు చేయడానికి నిందితులను గుర్తించడానికి సిసి కేమరాలు ఉపయుక్తమవుతాయని ఎస్పీ జానకి శర్మిల అన్నారు. నిర్మల్ పట్టణం లోని శ్రీనగర్ కాలనీలో శనివారం ఏర్పాటుచేసిన సిసి కేమరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు శ్రీనగర్ కాలనీ వాసులు తమకు తాము 30 కేమరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. నిందితులను సులువుగా గుర్తించడానికి ఇవి ఉపయోగపడుతాయని తెలిపారు. ఒక కేమరా వందమంది పోలీసులతో సమానమన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దన్నారు. వీటివలన అనేక అనర్థాలు వుంటాయని వివరించారు. ఎవరైన మత్తు పదార్థాలు తీసుకొన్నట్లు తెలిస్తే సమాచార మివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు ప్రవీణ్ ,సంజీవ్ అజయ్, శ్రావణి తదితరులు పాల్గోన్నారు.

## అక్రమంగా ఇంటి నెంబర్, పట్టా పొంది మోసానికి పాల్పడిన వైనం

### ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరుతున్న బాధితుడు పోచయ్య







**బెల్లంపల్లి, ఆగస్టు 02(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి తిలక్ స్టేడియం ఎదురుగా గల తోట పోచన్న అనే వృద్ధుని ఆధీనంలోని ఇంటి స్థలాన్ని స్థానికంగా ఉండే వంగల చక్రపాణి అనే వ్యక్తి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని బాధితుడు ఆరోపించాడు.బాధితుడి వివరాల ప్రకారం గత 60 సంవత్సరాలుగా తాను సి 21 క్వార్టర్‌లో నివసిస్తున్నానని,ఉద్యోగరీత్యా సింగరేణి ఉద్యోగం పదవి విరమణ పొందిన అనంతరం పక్కన ఉన్న కొద్ది స్థలంలో ఫెన్సింగ్ వేసుకొని చెట్లు పెంచుకుంటు జీవిస్తున్నామని తెలిపారు.అయితే తన క్వార్టర్ వెనకాల డోర్ వద్ద నిలబడి చక్రపాణి మున్సిపాలిటీ నుండి అక్రమంగా ఇంటి నెబరు పొందాడు ఆ తర్వాత 76 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకున్నాడని తెలియడంతో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా వెంటనే విచారణ జరిపిన అధికారులు ఆ ఇంటి నెంబర్‌ను తొలగించారు. అదేవిధంగా76 జీవో ప్రకారం పొందిన అక్రమ పట్టా విషయమై జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వ అధికారులకు తెలియజేయగా ఆ సమయంలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ ఉండగా అధికారులు వారి పనుల్లో వారు నిమగ్నమైపోయారని తెలిపారు.అయితే అక్రమంగా తన ఇంటి వెనుక నిలబడి తప్పుడు ఇంటి నెంబర్ పొంది పట్టా తీసుకొని మోసానికి పాల్పడ్డాడని అన్నారు. ఈ విషయమై సంబంధిత పోలీస్ రెవెన్యూ మున్సిపల్ అధికారులు పారదర్శకంగా విచారణ జరిపి వృద్ధులమైన మాకు న్యాయం చేయాలని కోరారు.తన ఆధీనంలో ఉన్న భూమికి పట్టా పొందెందుకై ప్రభుత్వ హయాంలో ప్రభుత్వానికి రుసుము కూడా చెల్లించినట్లు తెలిపారు.ప్రభుత్వం మారడంతో తనకు వచ్చే పట్టా ఆగిపోవడంతో తనకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## పులి దాడిలో మరణించిన పశు యజమానులకు నష్టపరిహారం అందజేసిన ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్






**సిర్పూర్ టౌన్: ఆగస్టు 2, ప్రజాజ్యోతి :** పెద్దపులి దాడిలో మరణించిన పశువుల యజమానులకు ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ నష్టపరిహారం అందజేశారు. సిర్పూర్(టి) మండల కేంద్రం లోని చీలపల్లి గ్రామానికి చెందిన జంటె బదిరామ్, లింబుగూడ గ్రామానికి చెందిన కోడ్ప జైతు, గుర్నులె మొతిరాం మరియు ఇటులక పహాడ్ గ్రామానికి చెందిన నికోడే గణపతి, కోట్రంగ సత్యనారాయణ లకు చెందిన పశువులు అడవిలో మేతకు వెళ్ళగా పెద్దపులి దాడిలో మరణించాయి.ఆయా పశువుల యజమానులకు శనివారం ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా నష్టపరిహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిజంతువుల దాడిలో పశువులు మరణించినట్లయితే వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని, విచారణ జరిపి నష్టపరిహారం అందజేస్తామని, అడవి జంతువులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాసిపేట మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

**కాసిపేట ఆగస్టు 2 (ప్రజాజ్యోతి) :** కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఖాళీ సీట్లలో ప్రవేశాల కొరకు సోమవారం 4 వ తేదీన పాఠశాలకు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకుని అడ్మిషన్ పొందగలరని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు పాఠశాలలో 6వ, 7వ తరగతుల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో ఎంపిసీ, బైపిసి, సిఈసి గ్రూపులలో , ద్వితీయ సంవత్సరంలో ఎంపిసీ, బైపిసి గ్రూపులలో సీట్లు కలవని తెలిపారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి ఆధార్ తో పాటు గతేడాది మార్కుల జాబితాతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## నేటి పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 2 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదివారం ఖానాపూర్ పాదయాత్రకు వస్తున్న సందర్భంగా, ఖానాపూర్ ఎమ్మెల్యే బెడ్మా బొజ్జుపటేల్ కార్యకర్తలతో రూట్ మ్యాప్‌ను పరిశీలించారు సిఐ అజయ్ కుమార్‌కి పలు సూచనలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలకు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బుజ్జి పటేల్ వివరించారు మన వెంట కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పలు పాఠశాలల్లో ఘనంగా స్నేహితుల దినోత్సవం





**బోథ్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండలంలోని వేదం, నాగభూషణం పాఠశాలల్లో శనివారం ముందస్తుగా ఘనంగా స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ కిషోర్ కుమార్‌లు మాట్లాడుతూ స్నేహం యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. అలాగే విద్యార్థులకు ఎల్లప్పుడూ స్నేహంతో మెలగాలని సూచించారు. ప్రజలు దేశాలు సంస్కృతులు వ్యక్తుల మధ్య స్నేహం శాంతి ప్రయత్నాలను ప్రేరేపించగలదని నిజమైన స్నేహం అనేది జీవితంలో గొప్ప బహుమతి అని స్నేహం అనేది ఒకరికొకరు సహాయం చేసుకోవడం ఒకరికొకరు తోడుగా ఉండడం అని తెలిపారు. స్నేహం అంటే అదొక విలువైన బంధం అని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఫ్రెండ్షిప్ డే బ్యాండ్లను ఒకరికొకరు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని జేఏసీ బంద్ విజయవంతం





**ఖానాపూర్ ఆగస్టు 2 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఖానాపూర్ నియోజకవర్గానికి మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజీకి ఖానాపూర్ లోని ఏర్పాటు చేయాలని జేఏసీ ఇచ్చిన బందు పిలుపులో భాగంగా శనివారం పట్టణంలో బంద్ విజయవంతం అయ్యింది బంద్ సందర్భంగా వ్యాపార వాణిజ్య మూసి ఉంచారు పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలను మూసివేశారు బందు సందర్భంగా పాఠశాల కళాశాలలో బందుకు సహకరించాలని జేఏసీ కోరగా అనుమతి లేనిదే బందు చేస్తారని పోలీసులు జేయసి నాయకులు సాగి లక్ష్మణరావు గంగారావు ఆకుల శ్రీనివాస్ కాశి వేణి ప్రణయ్ కుమార్ శ్రవణ్ తొ పాటు పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి సొంత పూజితపై విడుదల చేశారు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సి స్కూల్ పాఠశాల కళాశాలను ఖానాపూర్ లోని ఏర్పాట అయ్యేంతవరకు ఎన్ని అడ్డంకులు వచ్చిన ఉద్యమం ఆపేద లేదని స్పష్టం చేశారు.

## పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో కాంస్య పతకం

### గవర్నర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ఖానాపూర్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) :** నీతి అయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాకులలో కీలకంగా నిలిచిన నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్‌కు కాంస్య పతకం లభించింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో పెంబి బ్లాక్ నాల్గవ స్థానంలో నిలిచింది. ఆరోగ్య, పోషణ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర ఆరు సూచికలలో మెరుగైన పనితీరును ప్రదర్శించినందుకే ఈ పురస్కారం లభించిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో నాల్గవ ర్యాంకు రావడం గర్వకారణం. ఇది సమిష్టి కృషికి నిదర్శనం. ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్‌గా మారిన పెంబి మనందరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సంపూర్ణత అభియాన్‌లో భాగంగా గర్భిణీ స్త్రీల నమోదు, డయాబెటిస్ స్క్రీనింగ్, సప్లిమెంటరీ పోషకాహారం అందజేతలో వందశాతం పనితీరు, భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం, మహిళా సంఘాల రుణాల పంపిణీలో 94 శాతం పురోగతిని పెంబి బ్లాక్ సాధించిందని కలెక్టర్ వివరించారు.

## కొప్పునూర్ ఎస్సీ హాస్టల్లో "మాస్ ప్లాంటేషన్"కార్యక్రమం



**చిన్నంబావి మండల,(ప్రజా జ్యోతి) ఆగష్టు 02** చిన్నంబావి :మండల పరిధిలోని కొప్పునూర్ బాలుర హాస్టల్లో నిన్ననే శుక్రవారం ఉదయమే కొన్ని మొక్కలు నాటడం జరిగింది. అయినా వనపర్తి జిల్లా కలెక్టర్ గారు మరియు ఉన్నతాదికారుల ఆదేశం మేరకు ఈరోజు శనివారం ఉదయం కూడా మళ్ళీ హాస్టల్ కాంపౌండ్ లోపల, పరిసరాలలో, వన మహొత్సవంలో బాగంగా మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసారి ఇందులో వార్డెన్,వర్కర్స్ పాటు విద్యార్థులు కూడా భాగస్వాములై దగ్గరలోని నర్సరీ నుంచి తెచ్చిన వివిధ రకాల పెద్ద సైజు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ–చెట్లే మనకు ఆధారం,జీవనాదారం కాబట్టి, వనమహొత్సవంలో బాగంగా శనివారం హాస్టల్ సిబ్బంది, విద్యార్థులందరు కలిసి మాస్ ప్లాంటేషన్ చేయాలనే ఉద్దేశంతో భవిష్యత్తులో అందరికి పనికి వచ్చే రకరకాల కూరగాయలు, ఆకుకూరలు, పూలు, పండ్లకు సంబందించి పెద్ద సైజు మొక్కలను నర్సరీ నుంచి తెప్పించి నాటడం జరిగింది. మొక్కలు నాటడమే కాకుండా,ఇవి పెరిగి పెద్దగా అయ్యేంతవరకు వాటికి నీళ్లుపోసి కాపాడితే ముందు ముందు అవి మనల్ని కాపాడతాయి. ఈ వారంలో మరికొన్ని మొక్కలు తెచ్చి నాటుతాం అన్నారు."వృక్షో రక్షతి రక్షిత"అనే మాట మనం ఎవ్వరు మరవరాదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రవీందర్ రెడ్డితో పాటు వర్కర్స్ నరేష్,గోవిందు, హాస్టల్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేసి, అనుకున్న లక్ష్యం సాదించారు

## రాంపూర్ గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ



**నర్వ జులై 2 (ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నూతన రేషన్ కార్డు,పంపిణీ కార్యక్రమం, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి అన్నగారి ఆదేశాల మేరకు,నర్వ మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శనివారం నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో %ఐజజ% జనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి గారు, పంచాయతీ కార్యదర్శి భట్టుమూర్తి గారు,మండల రెవెన్యూ అధికారులు, మాజీ సర్పంచ్ గౌస్ మియ్యా,రామచంద్ర రెడ్డి,కొనింటి కురుమన్న, బొమ్మ రవిందర్‌రెడ్డి, బస్వరాజు, బాబుమియ్యా, లింగారెడ్డి,బొమ్మ బాల్‌రెడ్డి, బోంబాయి%వ్% అంజన్న, జైపాల్ గౌడ్, కుర్వ బాలప్ప, చిన్న అంజన్న, డీలర్ రాములు, తెలుగు కొండప్ప, చాకలి చంద్రప్ప, తెలుగు చెన్నకేశవులు, లబ్ధిదారులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ





**దేవరకద్ర ఆగష్టు 2 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శనివారము స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారము ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు గోపి యాదమ్మ, గోపి రేణుక, గోపి జయమ్మ, గోపి సత్యమ్మ ల ఇండ్ల నిర్మాణం కొరకు మున్సిపాలిటీ అధికారుల సమక్షంలో పూజ కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సీత్యా నాయక్,ఎ ఈఆకాష్,ప్రవీణ్ కుమార్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఫారుఖ్ అలీ, దేవస్థానం చైర్మన్ నర్సింహా రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి,అది హన్మంత్ రెడ్డి,అంజన్ కుమార్ రెడ్డి,నర్వ శ్రీనివాస్ రెడ్డి, మెకానిక్ శ్రీను, శేఖర్ రెడ్డి,కుర్వ రవి,రామస్వామి, రామాంజనేయులు,చెన్నప్ప, ఎద్దుల కృష్ణయ్య, దొబ్బలి రాము, శ్రీనివాస్ సాగర్, బైండ్ల రాములు, నక్క నర్సిములు, బాలప్ప, సంతోష్, మన్యం, బడల ఆంజనేయులు, వెంకట స్వామి, మన్యం తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం





ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోనీ ప్రతి మారుమూల ప్రాంతానికి నాణ్యమైన నిరంతర విద్యుత్ ఇవ్వటమే ప్రభుత్వం ధ్యేయం అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెలటూరు గ్రామంలో రూ. 2.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫారుకి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి సైతం ఉన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనీ ప్రతి మారుమూల ప్రాంతానికి నాణ్యమైన నిరంతర విద్యుత్ ఇవ్వటమే ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఇందులో భాగంగానే నేడు మారుమూల గ్రామమైన చిన్నంబావి వెలటూర్ గ్రామంలో ఒక 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. దీనితో పాటు పానగల్ మండల పరిధిలో రూ. 49.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి, పానగర్ మండలం జమ్మాపూర్ గ్రామంలో రూ. 2.02 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి నేడు కొల్లాపూర్ లో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. పానగల్ మండలంలో 132/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయి ప్రారంభిస్తే అక్కడి నుండి కొత్తగా మరో (15)33/11 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుసంధానం చేయవచ్చున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కోడేరు మండలంలోని మైలారం, మాచుపల్లి, పస్పుల, పెద్దకొత్తపల్లి మండల పరిధిలో వెన్నంచర్ల, మరికల్ గ్రామాలకు సంబంధించిన మరో 4 సబ్ స్టేషన్లకు కొల్లాపూర్ లో శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వెలటూర్ గ్రామంలో రూ. 2.2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 33/11 కెవి సబ్ స్టేషన్ ద్వారా 3 ఫీడర్ల తో 950 బోరుబావులు, 600 డొమెస్టిక్ కనెక్షన్లు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. మూడు ఫీడర్ల కింద 6 గ్రామాలు వెలటూర్, చిన్న మహదేవ్, అయ్యవారిపల్లి, కాలురు, వెంకటంపల్లి, సోలీపూర్ గ్రామాలకు మూడు ఫేజ్ ల నాణ్యమైన విద్యుతు అందనుంది. ఆయా గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరనున్నాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఇంచార్జి సుబ్రమణ్యం, టి.జి.ఎస్.పి.డి.సి ఎల్ ఎస్. ఈ యు. బాలస్వామి, డి. ఈ శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, జూపల్లి అరుణ్, రాజేంద్ర ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నిర్వాసితుల సమస్యపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టుల

– శ్రీశైలం నిర్వాసితులకు చదువుకున్న వారికి అర్హత ఉన్నవారికి ప్రతి ఇంటికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ
– చదువు లేని విద్యార్హతలు లేని వారికి 10 లక్షల వరకు నష్టపరిహారం ఇవ్వాలి



**చిన్నంబావి మండలం. (ప్రజా జ్యోతి) ఆగస్టు 2** చిన్నంబావి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం కోసం విచ్చేసినటువంటి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క స్థానిక మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వస్తున్న సందర్భంగా 98 జీవో నిర్వాసితుల సమస్యపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్ట్ ఎంతవరకు సమంజసం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం ఈ సందర్భంగా మాదాసి పెద్ద, మల్లయ్య మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి శ్రీశైలం నీటి ముంపుకు గురై అనేక ఇబ్బందులకు గురవుతూ ఇతరులకు వెలుగునిచ్చి శ్రీశైలం నిర్వాసితులు మబ్బులో మగ్గుతున్న నిర్వాసితుల సమస్యపై పట్టించుకునే నాధుడు కరువైందు 40 సంవత్సరాల క్రితం తాత్కాలిక నష్టపరిహారం ఇస్తూ బలవంతంగా ఊర్లను విడిపించిన్రు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 98 జీవో తీసుకువచ్చి నిర్వాసితులకు న్యాయం చేయాలని అనుకున్నారు కానీ న్యాయం చేయడం పక్కన పెడితే నిర్వాసితులను అణగ తొక్కే ప్రయత్నం చేశారు ఆంధ్ర పాలకులే అనగదొక్కారు అనుకుంటే తెలంగాణ వచ్చిన తర్వాత కూడా మన ప్రాంతం నాయకులు కూడా శ్రీశైలం నిర్వాసితులను అణచివేయడం జరిగిందన్నారు. శ్రీశైలం నిర్వాసితుల సమస్యపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయించడం ఎంతవరకు సమంజసం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రస్తుత పాలకులుగాని శ్రీశైలం నిర్వాసితులను అణిచివేయడమే ఈ పాలకులకు తెలుసు కానీ ఏళ్ల నుండి ఉన్న సమస్యను పట్టించుకుని ఈ సమస్యను తీర్చుదామన్నటువంటి ఆలోచన లేని పాలకు లు 98 జీవో వచ్చింది శ్రీశైలం నిర్వాసితులకు చదువుకున్న వారికి అర్హత ఉన్నవారికి ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామన్నారు చదువు లేని విద్యార్హతలు లేని వారికి 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి కాబట్టి ఇప్పటికైనా శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో ప్రకారంగా అర్హతలు ఉన్నవారికి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తూ అర్హత లేని వారికి నష్టపరిహారంగా 10 లక్షలు అమౌంటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు బిడ్డ శ్రీ వేముల రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తూ ఈ అక్రమ అరెస్టులు చేయించడం సబబు కాదు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం.కే మల్లయ్య మదాసి కురువ శ్రీశైలం నిర్వాసితుడు స్థానిక ఎలక్షన్లలో నిర్వాసితులు ఏకతాటిగా కలిసొచ్చి స్థానిక ఎలక్షన్లో సత్తా చూయించాలని కొరకు ఈ కార్యక్రమంలో మాదాసి కె.మల్లయ్య గారితో పాటు ఉగ్ర. నరసింహ, జానీ దేగ, శేఖర్ కురుమయ్య తదితరులు ఉన్నారు.

# రోడ్డు విస్తరణ సమస్యల పరిష్కారం దిశగా మార్నింగ్ వాక్

– పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలి – సమస్యలను అడిగి తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలనీ మార్నింగ్ వాక్ చేస్తూ రోడ్డు విస్తరణ సమస్యల పరిష్కారం దిశగా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మార్నింగ్ వాక్ ముందుకు సాగింది. మార్నింగ్ వాక్ లో భాగంగా శనివారం వనపర్తి పట్టణంలోని 9, 25, 26 వార్డులలో రామాలయం నుండి మర్రికుంట వరకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేస్తూ రోడ్డు విస్తరణ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి వనపర్తి పట్టణంలో ఉండే సమస్యలను పట్టించుకోకుండా వనపర్తి పట్టణాన్ని సర్వనాశనం చేశారనీ ఆరోపించారు. వార్డులో ఉండే సమస్యలు సీసీ రోడ్లు, కరెంటు స్తంభాలు, మురికి కాలువలు, వీధిలైట్లు, పెన్షన్లు వెయ్యకుండా మాయ మాటలు చెప్పి పది సంవత్సరాల అధికారంలో ఉన్నారనీ అన్నారు. పది సంవత్సరాలలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈనాడు ఏ ముఖం పెట్టుకొని వార్డులలో తిరుగుతున్నారు వారు రాజకీయ లబ్ధి కోసం తిరుగుతున్నారనీ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పథకాలు అందించే విధంగా ముందుకు వెళుతుందనీ పేర్కొన్నారు. 10 లక్షల ఆరోగ్య భీమా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు లాంటి పథకాలు ప్రజలకు అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందనీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, సత్యం సాగర్, బ్రహ్మం చారి, యాదగిరి, జంపన్న యాదవ్, పాషా నాయక్, మధు గౌడ్, నందిమల్ల శ్యామ్, శరవంద, ఎల్ఐసి కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యు ఐ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు ఉదండాపూర్ నిర్వాసితులకు సామూహిక భోజనాలు

– ఆర్అండ్ఆర్ ప్యాకేజీ క్రింద 175 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం
– మీ త్యాగాల వల్లే ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది
– మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల : ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఉదండాపూర్ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం 175 కోట్ల రూపాయల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని విడుదల చేసింది అని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు శనివారం జడ్చర్లలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న మన జిల్లా ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటి పరిదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఈ నిధులను మంజూరు చేయించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. డిసెంబర్ నెలలోపు మిగిలిన అన్ని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలను కంప్లీట్ చేస్తామని ఉదండాపూర్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు హామీ ఇవ్వమని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి తనకు తెలిపారని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. మిగిలిన వారందరికీ కూడా ఇప్పటికే వచ్చేవి. కొంతమంది రాజకీయాల ఒత్తిడి వల్ల అభ్యంతరాలు తెలిపారు. ఈ కారణంగా అందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విడుదల కాలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్ లో 45 కోట్లు, 2025 జనవరిలో 30 కోట్లు మంజూరు కాగా. నారాయణపేట, కొల్లాపూర్ నియోజక వర్గ కేంద్రాలలో జరిగిన బహిరంగ సభల సందర్భంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లాను. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీని రైతుల, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏకకాలంలో 175 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 3న ఉదండాపూర్ నిర్వాసిత గ్రామాల ప్రజలు దాదాపుగా 5000 నుండి 6000 మంది ప్రజలకు సామూహిక భోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నిర్వాసితులందరికీ ప్లాట్లు కేటాయించి సంవత్సరం నరకాలములో ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేటట్లు చర్యలు చేపడతామన్నారు. భూముల నష్టపరిహారాన్ని పెంచే విషయం న్యాయస్థానం పరిధిలో ఉంది ఆ సమస్య కూడా త్వరలోనే పూర్తి అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాద్మి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు మినాజ్, మాజీ ఎంపీపీ నిత్యానందం, కౌన్సిలర్లు ఉమాదేవి, చైతన్య చౌహాన్, రహీముద్దీన్, విజయ్, కుమ్మరి రాజు, శ్రావణి, రమేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శ్రేష్టమైనవి ఆరోగ్యవంతమైన
## తల్లిపాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగష్టు 2** తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైనవి ఆరోగ్యవంతమైన అని తల్లిపాలు తాగడం వల్ల బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంచుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ సెంట్రల్ లో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆధునిక సమాజంలో తల్లులందరూ కాన్పు అయిన అరగంటలోపే బిడ్డకు తల్లి పాలు త్రాగించాలని తల్లిపాలు త్రాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు. కొందరు తల్లులు బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తమ అందం చెడిపోతుందని ఈ తరం తల్లులు అలా చేస్తున్నారు అని అన్నారు. ఉద్యోగరీత్యా కొందరు తల్లులు పిల్లలకు తల్లిపాలు ఇవ్వడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రైతు శాఖ సిబ్బంది శిశు సంక్షేమ శాఖ సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉంచాలని పిల్లలకు డబ్బా పాలు పోతుపాలు త్రాగించడం వల్ల వారి ఆరోగ్యం పాడవుతుందని వారు తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుంది క్యాన్సర్ రాకుండా నివారిస్తుందని కుటుంబ నియంత్రణ పద్ధతికి కూడా ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ రఫిక్. ప్రవీణ్ కుమార్.రాజగోపాల చారి. సుభాష్ చంద్ర. చక్రపాణి. రమేష్. ఎం సి హెచ్ సెంటర్ సూపర్వైజర్లు లిల్లీ రోజ్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసన్న. సోహన్. అభినయ్. అంగన్వాడి కార్యకర్తల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ఆగస్టు02(ప్రజా జ్యోతి ప్రతినిధి):** 2025–26 విద్యా సంవత్సరానికి గాను గద్వాల జిల్లా లోని గిరిజన విద్యార్థిని/విద్యార్థుల నుండి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్(బేగంపేట,రామాంతపూర్) యందు1వ,తరగతి లో( డే స్కాలర్)ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం,వనపర్తి నుండి పొందవచ్చునని అన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థిని విద్యార్థులు తేదీ 01.06.2018 నుండి 31.05.2019 మధ్యజన్మించిన వారు మాత్రమే అర్హులని వారి యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50 లక్షలు,పట్టణ ప్రాంతం వారికి రూ.2 లక్షల లోపు ఉండాలని అన్నారు.దరఖాస్తుతో పాటు నివాస ధ్రువీకరణ పత్రం, కుల,జనన,ఆదాయ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ పై అటెస్టెడ్ చేయించి ఈ నెల 8 తేదీ సాయంత్రం గం.5:00 లోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం,రూం నెం.118, ఐ.డి.ఓ.సి,వనపర్తి నందు సమర్పించాలని తెలిపారు. ఈ నెల12తేదీన సాయంత్రం 4:00 గంటలకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడునని ప్రకటన ద్వారా తెలియజేశారు.

## భావి తరాలకు స్ఫూర్తిదాయకం పింగళి వెంకయ్య

– తిరుమల ప్రభాకర్ రెడ్డి



**బయ్యారం, ఆగస్టు 2. ప్రజాజ్యోతి :** జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 1876,ఆగస్టు 2న కృష్ణాజిల్లా భట్లపెనుమర్రులో జన్మించారు. ఈ క్రమం లో శనివారం పింగళి వెంకయ్య 149వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖులు ఘన నివాళు లు అర్పించారు. ఈ నేపథ్యంలో జాతీయ పతాక రూపకర్త, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి కాంగ్రెస్ నాయకులు సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.పింగళి వెంకయ్య తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు.బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన పేరు గడించారన్నారు. దేశానికి,రాష్ట్రానికి పింగళి వెంకయ్య నిరుపమాన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామని అన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులలో సామాజిక అవగాహన పెంపొందించాలి

– కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు



**మరిపెడ,ఆగస్టు02(ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయులు విద్యార్థులలో సామాజిక అవగాహన పెంపొందించాలి అని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు అన్నారు. శనివారంమరిపెడ ఉన్నత పాఠశాలలో మరిపెడ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర పాఠశాల సముదాయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ పై రివ్యూ నిర్వహించారు.ప్రతిఉపాధ్యాయుడు విద్యార్థులందరికీ కాన్సెప్చల్ అండర్స్టాండింగ్,ప్రీ రిక్విసిట్స్, సెన్సిటివిటీ అంశాలను ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా ఉన్నతమైన శిక్షణ ఇవ్వాలని కోరారు.తదుపరి గెస్ట్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ బయగాని రామ్మోహన్ మరియు సాంసన్ సుధాకర్ఉపాధ్యాయులందరికీ లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సాంఘిక శాస్త్ర అంశాలను విద్యార్థులకు ఎలా బోధించాలో, లర్నింగ్ అవుట్ కమ్స్ ఏ విధంగా సాధించాలో ప్రతి ఉపాధ్యాయుడి చేత ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ఉపయోగింపజేసి అర్థం చేయించారు.ఈ కార్యక్రమంలో నరసింహుల పేట, చిన్న గూడూరు, మరిపెడ మండలంలోని సాంఘిక శాస్త్రఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాయపర్తి జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

– మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి





**రాయపర్తి, ఆగస్టు 02, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను శనివారం రాయపర్తి మండలం స్పెషల్ ఆఫీసర్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి శనివారం ఆకస్మికంగా సందర్శించి పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించడం జరిగినది. అలాగే విద్యార్థుల కోసం వండుతున్న వంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చెసారు.వీరి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ తనిఖీ


– మోడల్ స్కూల్ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్




**చెన్నరావుపేట ఆగస్ట్ 2 (ప్రజా జ్యోతి) :** చెన్నరావుపేట మండలం లోని అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో రాష్ట్ర మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ శనివారం రోజున తనిఖీ చేపట్టారు ఇందులో భాగంగా మోడల్ స్కూల్లో గల అన్ని ల్యాబ్ లను కెమిస్ట్రీ ల్యాబ్, బోటనీ జువాలజీ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్, మ్యాథమెటిక్స్ ల్యాబ్, లాంగ్వేజ్ ల్యాబ్,లైబ్రరీ, ఒకేషనల్కు సంబంధించిన హెల్త్ కేర్ అండ్ బ్యూటీ అండ్ వెల్నెస్ సంబంధించిన ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించారు అదేవిధంగా మధ్యాహ్న భోజన బియ్యం నిల్వ ఉన్న రూమును సందర్శించారు, ఎమర్జెన్సీ మెడికల్ రూమ్, తరగతులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు ఈరోజు హాజరైన విద్యార్థిని విద్యార్థుల సంఖ్యను తెలుసుకున్నారు అదేవిధంగా ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విలువైన సలహాలను సూచనలను అందజేస్తూ రాబోయే రోజుల్లో మోడల్ స్కూల్స్ను పటిష్టవంతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీదే ఉన్నందున ఇంకా బాగా కష్టపడి మంచి ఫలితాలను సాధించి విద్యార్థుల సంఖ్యను పెంచుకునేలా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్ కి సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీమతి సిహెచ్ జ్యోతి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాయపర్తి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

– ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ



**రాయపర్తి ఆగస్టు 2 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలో శనివారం 320.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుద్ధ సునీల్, కార్యదర్శి గారె నర్సయ్య, కోశాధికారి కంది ప్రభాకర్, క్లబ్ మెంబర్లు అల్లాడి సతీష్, పోగులకొండ వేణు తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుపై బిఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారం



**ఆత్మకూరు, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) :** బనకచర్ల ప్రాజెక్టు పై బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్,కెటిఆర్,హరీష్ రావులు చేస్తున్న దుష్ప్రచారాన్ని టిడిపి పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేష్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, కందుకూరి నరేష్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయన కుమారుడు కెటిఆర్, అల్లుడు హరీశ్ రావులు బనకచెర్ల ప్రాజెక్టును ముందుపెట్టి ప్రాంతీయ విభేదాలు సృష్టించి తెలంగాణ లో తెలుగుదేశం ఎదగరాదనె దురుద్దేశంతో పని కట్టుకుని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బనకచెర్ల ప్రాజేక్టు పై రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి తన నిర్ణయం వెల్లడించి తరువాత ఎవరికిరావసిన వాట వారికి రానప్పుడు మాట్లాడాలి తప్ప పనికట్టుకోని ప్రతిరోజు చెప్పిన అంశం పైనే పలుమార్లు అబద్ధాలు ప్రచారం చెయ్యటం కెసిఆర్ కుటుంబానికి తగదని తెలిపారు. ఆనాడు తెలంగాణ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటులో ప్లకార్డులు పట్టుకొన్న జగన్ స్నేహితుడు అయ్యాడు,కెసీఆర్ కు టిక్కెట్ ఇచ్చి ఓట్లు వేసి గెలిపించిన తెలుగుదేశం పార్టీ శత్రువు అయిందని అన్నారు. కెసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాయలసీమను రతనాల సీమ చెస్తానని, రెండు రాష్ట్రాలు కత్తులు దూయటం అవసరం లేదని కరచాలనం కావాలని, భేషజాలు కు పోకుండా పెద్దన్న పాత్ర పోషిస్తానని అప్పుడు ప్రగతి భవన్లో ఇరువురు ముఖ్యమంత్రులు కుడికాలు పెట్టి నేడు ఎడమ కాలును చూపుతున్నారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రవహిస్తున్న గోదావరి, క్రిష్ణా నదుల నుండి ప్రతి ఏటా దాదాపు 3000 టీఎంసీల నీరు వృథాగా సముద్రం పాలవుతోంది అని అన్నాడు.

రిడిజైనింగ్ పెరుతో ఇంజనీరు అవతారమెత్తిన కెసీఆర్ నేడు ప్రజలకు ఏమి సమాదానం చెపుతారని అన్నారు. అబివృద్దిలో రెండు తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉండాలని నారా చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో తన ఆకాంక్ష ను వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ ఎదుగుతే తన పార్టీకి మనుగడ కష్టమని కెసీఆర్ ఓర్వలేక, చంద్రబాబు నాయుడు పైన, తెలుగు దేశం పార్టీ పైన ఆంద్రపార్టీ అని చెబుతూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి తన ఉనికిని కాపాడుకోవాలని చూస్తున్నారని, ఇలాంటి అనాలోచిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# రైతులు సాగునీటి కొరతతో ఇబ్బంది పడొద్దు

– చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

– తిరుమలాయ పెల్లి గ్రామంలో డి.బి.ఎం 55 కెనాల్ పూడిక తీతపనులు ప్రారంభం

– పూడిక తీతపనులు తర్వాత రైతులకు నిరంతరం సాగునీరు – పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**రాయపర్తి ఆగస్టు 2 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని తిరుమలయపల్లి గ్రామంలో శనివారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి డి.బి.ఎం 55 కెనాల్ పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలయాపల్లి గ్రామ పరిధిలో ఆపరేషన్ & మెయింటెనెన్స్ (ఓ&ఎం) నిధుల నుండి సుమారు రూ.8 లక్షల వ్యయంతో డి.బి.ఎం 55 కెనాల్లో జంగల్ క్లీనింగ్ మరియు పూడికతీత పనులను రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రారంభించామని రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది అన్నారు.ఈ పనులు పూర్తయిన తరువాత తిరుమలయ్యపల్లి గ్రామ పరిధిలోని సుమారు 500 ఎకరాల సాగు భూములకు నిరంతరాయంగా నీటి సరఫరా జరుగుతుంది. ఈ కెనాల్లో సంవత్సరాలుగా పేరుకుపోయిన గడ్డిని, పూడికను పూర్తిగా తొలగించి, నీటి ప్రవాహం మెరుగుపర్చేలా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారుఇందులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఉన్న కెనాలలో కూడా శుద్ధిత పనులు దశలవారీగా చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సాగునీటి లభ్యత పెంచేందుకు తాను ప్రతి స్థాయిలో ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్ మరియు మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకారు మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ వెంకన్న, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, చెవ్వ కాశీనాదం, యుల్లంగుల నరసయ్య నరసింహమూర్తి, గ్రామ మండల స్థాయి నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, మండల అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, నీటిపారుదుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. చెరువు పూడిక పనులను ప్రారంభించి నందులకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య




**మరిపెడ,ఆగస్టు02(ప్రజాజ్యోతి) :** పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల జీవో సవరించి రోజు కూలి రూ.800 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న డిమాండ్ చేశారు.శనివారం మరిపెడ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మికుల సమావేశం నిర్వహించి అనంతరం వీరయ్య మాట్లాడుతూ 1948 కనిస వేతనాల చట్టపకారం రెండు సంవత్సర కోసారి పెరిగిన ధరలు సామాజిక ఆర్థిక పరిస్థితులు ఆధారంగా కనీస వేతనాలు జీవో సవరించే అమలు చేయాలి కానీ గత 11 సంవత్సరాల కాలంలో కనీస వేతన జీవ సవరించే అమలు చేయలేదు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎమ్మెల్యే ఎంపీ వంటి ప్రజా ప్రతినిధులు ఉద్యోగుల జీతాలు పెరుగుతాయి. వ్యవసాయ కార్మికుని యొక్క వేతనాలు పెరగవు నోరులేని శ్రమజీవుల గురించి పాలకులకు పట్టదు విద్య వైద్యం ఖర్చులు భరించలేని భారంగా మారాయి. స్కూల్ ఫీజులు పుస్తకాల ధరలు రవాణా చార్జీలు ఆసుపత్రి ఫీజులు మందుల ధరలు నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయి స్త్రీ, పురుషులకు సమాన వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని భూమిలేని వ్యవసాయ కార్మికులకు కూలి బందు కింద 12000 వెంటనే చెల్లించాలని మహిళలం దరికి 2500 ఇవ్వాలని కార్మికుల పేర్లను గ్రామపంచాయతీలో రిజిస్టర్ చేయాలని మండల రెవెన్యూ అధికారులు లేబర్ డిపార్ట్మెంట్ గ్రామాలలో పర్యటించి కనీస వేతనాలు అమలయ్యేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు పెండ్ర నాగమ్మ, ఓడపల్లి వెంకటలక్ష్మి,ఓడపల్లి సమ్మక్క, వెంకటమ్మ,గుమ్మిడిల్లి వెంకటమ్మ, శాంతమ్మ, చేనబోయిన ఉపేంద్ర, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి నూతన ఎంపీడీవోగా

# బాధ్యతలు స్వీకరించిన పసరగొండ రవి



**నల్లబెల్లి ఆగస్టు 2 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో)గా పసరగొండ రవి శనివారం అధికారి కంగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జడ్పీ సీఈవో రామ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గత ఏడాదిగా నల్లబెల్లి మండల పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ అధికారిగా సేవలందిస్తున్న రవికి ఈ పదోన్నతి లభించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పసరగొండ రవిని కార్యాలయ సిబ్బంది ఘనంగా అభినందించారు. సూపరింటెండెంట్ ఎండి. అభిద్ అలీ, సీనియర్ అసిస్టెంట్ శారదా, శైలేజా, పరం జ్యోతి, గంగాధర్, రఘువరన్ తదితరులు ఆయనకు పూలమాలలతో స్వాగతం పలికారు. దీర్ఘకాలంగా మంచి పరిపాలన కొనసాగిస్తున్న ఆయనకు ఎంపీడీవోగా పదోన్నతి రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన రవి నాకు ఇవ్వబడిన కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తాను. మండల అభివృద్ధిలో భాగస్వామిగా మారేందుకు కృషి చేస్తాను. ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో స్పందిస్తూ, స్థానిక సంస్థల పరిపాలనను మరింత బలోపేతం చేస్తాను, అని తెలిపారు.ప్రజల అవసరాలను తీర్చడంలో కార్యాలయ సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తానని రవి పేర్కొన్నారు. ఆయన తహతహలతో కొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. మండల అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత నేపథ్యంలో స్థానికంగా విశ్వాసం నెలకొంది.

## మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా

# సదయ్య, రాజేందర్ ఎన్నిక



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 2 :** శనివారం రోజున పురపాలక సంఘం భూపాల పల్లి మున్సిపల్ కార్మికులందరూ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎన్నికల లో సంకటి సదయ్య, బిల్ కలెక్టర్ ను అధ్యక్షునిగా, కల్లేపల్లి తిరుపతి, ఉపాధ్యక్షునిగా, నగవత్ రాజేందర్ (బద్రి) ప్రధాన కార్యదర్శిగా, క్యాషియర్ రాపర్తి జంపయ్య, గౌరవ అధ్యక్షులు బండారి బాబు, నన్నపు ప్రకాష్, ముఖ్య సలహాదారులు ఓరుగంటి రాజేందర్, జనగాని వెంకటేశ్వర్లు మరియు మెంబర్స్ అల్లూరి మంజుల, ఏకు సునీత అంతడుగుల సతీష్ గార్లను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీయుత బిర్రు శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కార్మికులందరూ పాల్గొనడం జరిగింది. ఎన్నిక కాబడిన వారు, వారిని ఎన్నుకున్నందుకు కార్మికులందరికీ ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు తల్లి పాలు అందించాలి




**ఆత్మకూరు, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) :** పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు తల్లి పాలు అందించాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. తల్లి పాలతో పిల్లలు ఆరోగ్య వంతంగా ఎదుగుతారని సూచించారు. తల్లి పాలతో శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. కల్తీ ప్రపంచంలో తల్లి పాలే పిల్లల ఎదుగుదలకు అవసరమని తెలిపారు. తల్లి పాలే పిల్లలకు అమృతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి శ్వేతా, అంగన్ వాడి టీచర్లు దేవమ్మ, శ్రీవిద్య, కరుణ, పుష్పలీల, వాణి, పద్మ, కరుణ ఆశ కార్యకర్తలు రమా, వరలక్ష్మి, ఏఎన్ఎం సునీత, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిబ్ కో, ఇఫ్కో సంస్థల అవగాహన సదస్సు





**భీమదేవరపల్లి,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) :** ముల్కనూరు సహకార సంఘం, క్రిభ్కో ఐ.పి.ఎల్, ఇఫ్కో సంయుక్తంగా ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడత విడుదల సందర్భంగా అవగాహనా సమావేశాన్ని నిర్వహించారు. శనివారం మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంకులో రైతులు, సహకార సంఘం సభ్యులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం కింద ప్రతి అర్హత గల రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.6,000 నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతును ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు పీఎం కిసాన్ పథకం స్థితిని ఆన్లైన్లో ఎలా చెక్ చేయాలి, ఆధార్, బ్యాంక్ వివరాలను ఎలా అప్డేట్ చేయాలి, లబ్ధిదారుల జాబితాలో పేరు ఎలా ఉండాలన్న అంశాలపై స్పష్టత ఇచ్చారు. రైతులు ఈ పథకం ద్వారా తమ వ్యవసాయ ఖర్చులు తీర్చుకోవడంలో ఎలా ఉపశమనమవుతుందో వివరించారు. ఈ సమావేశంలో క్రిభ్కో సేల్స్ ఆఫీసర్ తులసీదర్ రెడ్డి, ఐపిఎల్ సేల్స్ ఆఫీసర్ రాంబాబు, ఇఫ్కో సేల్స్ ఆఫీసర్ అక్షయ్ రెడ్డి తమ సంస్థల ద్వారా రైతులకు సమయానుకూలంగా నాణ్యమైన ఎరువుల సరఫరా, సమగ్ర పోషక ధాన్యం నిర్వహణ (ఐ ఎన్ ఎం)వంటి విషయాల్లో చేస్తున్న కృషిని వివరించారు. యూరియా, డీఏపీ, ఎన్పీకే, లిక్విడ్ బయోఫెర్టిలైజర్లు వంటి సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ములుకనూరు సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జనరల్ మేనేజర్ రాం రెడ్డి, ఉపాధ్యక్షులు వీరయ్య, కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కేసుల విచారణలో పోలీసు జాగిలాలు కీలకం


– జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే






**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) :** పోలీసు శాఖలో వివిధ కేసుల విచారణలో పోలీసు జాగిలాల సేవలు కీలకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు జాగిలాల కోసం నూతన గదులను ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జాగిలాలు ఎస్పీకి గౌరవం అందజేశాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీసు జాగిలాల సౌకర్యార్థం నూతనంగా నాలుగు గదులను ప్రారంభించినట్లు తెలిపారు. పేలుడు పదార్థాలు కనుక్కోవడం, హత్య కేసులను చేధించడం, మాదక ద్రవ్యాలను, దొంగలను పసిగట్టడం వివిధ కేసుల విచారణలో పోలీసు జాగిలా ల సేవలు వినియోగిస్తామన్నారు. జాగిలాలకు ప్రతిరోజు వ్యాయామం చేయించడంతో పాటు, మెనూ ప్రకారం ఆహారం అందిస్తూ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని డాగ్ స్క్వాడ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ.నరేష్ కుమార్, డిఎస్పిలు సంపత్ రావు, నారాయణ నాయక్, ఇన్స్పెక్టర్లు నరేష్, నగేష్,కిరణ్, రత్నం, ఎస్ బి ఇన్స్పెక్టర్ నరేష్, రమేష్, వెంకటేశ్వర్లు, డాగ్ హ్యాండ్లర్స్ తిరుపతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాలలో యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం




**బయ్యారం, ఆగస్టు 2. ప్రజాజ్యోతి :** మహబూబా బాద్ జిల్లా బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ ఎస్, పోలీస్ శాఖ ఆధ్వర్యం లో యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరు పతి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను, సైబర్ క్రైమ్ మోసాల పట్ల అవగా హనతో పాటు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులు వివ రించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజమణి, ఎన్ ఎస్ఎస్ పిఒకె సంతోష్, అధ్యాపకులు ఏవిఎన్ రాజు, కుమారస్వామి, స్నేహ, వెంకటలక్ష్మి, రాములు, బిక్షం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

### జిమ్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### గేయిల్ ఇండియా లిమిటెడ్ సీనియర్ మేనేజర్ బాలాజీ

తుంగతుర్తి, ఆగస్టు 2(ప్రజా జ్యోతి): ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో గేయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పల్లెల్లో జిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంస్థ సీనియర్ మేనేజర్ బాలాజీ తెలిపారు. శనివారం మండల



కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిమ్ ను వ్యాయామ ఉపాధ్యాయుడు కొండగడుపుల యాకయ్య తో కలిసి సందర్శించి మాట్లాడారు. ప్రజలు నిత్యం వ్యాయామంతో పాటు జిమ్ ను చేయాలన్నారు. మారుమూల ప్రాంతంలోని ప్రజలను ఆరోగ్యంగా ఉంచేందుకు గేల్ సంస్థ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరికొన్ని గ్రామాల్లో జిమ్ లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులు వారిని శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కరుణాకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవాలకు టీకాలు వేయించాలి

### పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ శ్రీనివాసరావు

తుంగతుర్తి, ఆగస్టు 2, (ప్రజా జ్యోతి): మూగజీవాలకు వర్షాకాలంలో నీలి నాలుక వ్యాధి రాకుండా టీకాలు వేయించుకోవాలని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం తుంగతుర్తి ప్రాంతీయ పశు



వైద్యశాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేసి టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఉచితంగా గొర్రె జవాలకు నీలి నాలిక వ్యాధి రాకుండా ఇచ్చే టీకాలను గొర్రెల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్య సహాయక సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్, బుచ్చిబాబు ,గణేష్, గొర్రెల కాపర్లు లింగయ్య, అవిలయ్య, నాగయ్య యాదయ్య తదితరుల పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం

### తూర్పు గూడెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

తుంగతుర్తి, ఆగస్టు 2, (ప్రజా జ్యోతి): తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని అంగన్వాడి టీచర్లు పోలేపాక అంజలి, బింగి జ్యోతి అన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీజ ఆదేశాల మేరకు



మండల పరిధిలోని తూర్పుగూడెం 1,2 అంగన్వాడి కేంద్రం లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ బిడ్డ కు అందించవలసిన ముర్రు పాలను వాటిలో ఉండే పోషకాలను వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు తప్పనిసరిగా తాగించాలన్నారు. ముర్రు పాలు బిడ్డకు మొదటి సహజ టీకా అని అన్నారు. అందులో ఉండే ప్రోటీన్లు, ఫ్యాటీ యాసిడ్స్, లాక్టోజ్, విటమిన్లు, ఇమ్యూనో గ్లోబ్యులిన్స్ బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు, రోగనిరోధక వ్యవస్థ బలపడేందుకు తోడ్పడుతాయన్నారు. అలాగే వ్యాధుల నుంచి రక్షణ కలిగిస్తాయన్నారు. బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు జయమ్మ, స్వర్ణ, ఆశా కార్యకర్తలు శ్రీదేవి నాగమణి,ఆయాలు దాసరి మనమ్మ, ముత్తమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

### – వ్యనసాయ అధికారి శైలజ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి): రైతులకు వ్యవసాయ పరికరాలపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఎ. శైలజ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్ప్రేయర్స్, రోటవేటర్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, ట్రాక్టర్తో నడిచే పనిముట్లు (డిస్క్హారో, కల్టివేటర్) లేజిబిల్,) బండ్ ఫార్మర్, (బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్, గడ్డి కట్టలు కట్టే యత్రం (బ్రేటర్) తదితర యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నవి. కావల్సిన రైతులు దరఖాస్తు ఫారంతో పాటు భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ట్రాక్టర్ పరికరాలు కావాల్సిన రైతులు (ట్రాక్టర్ ఆర్సీ) మరియు ఒక ఫోటోతో ఆగస్ట్ 5వ తేదీ నుండి మీ సంబంధిత వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. లక్షకు పైగా సబ్సిడీ ఉన్న యంత్రాలను రైతు సంఘాలకు మాత్రమే కేటాయించడం జరిగిందని తెలిపారు.

## ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహణ

### చికిత్సతో పాటు ఉచితంగా మందులు పంపిణి

భువనగిరి,ఆగస్ట్ 2(ప్రజాజ్యోతి):



)భువనగిరి పట్టణం లోని,రైల్వే స్టేషన్ ఎదురుగ,యాక్సిస్ బ్యాంకు పక్కన,నూతనంగా నెలకొల్ప బడిన ఆయుష్మాన్ ఆయుర్వేదిక్ ఆసుపత్రి సౌజన్యం తొ ఎంసికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత,మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.. ఈ మెడికల్ క్యాంప్ లో బి ఏ ఎం ఎస్ ఆయుర్వేదిక్ డా,ఖాజా ఖాన్ బృందం ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా,వైద్య సేవలు అందించినట్లు డా,ఖాజా ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి ప్రారంభం చేసిన కొద్ది రోజులకే పేదలకు ఉచిత వైద్యం అందించాలని దృఢ సంకల్పం తొ,ఉచిత మెగా క్యాంప్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇందులో రోగులకు, షుగర్,బీపి,సిబి పి,వైడాల్ రక్త పరీక్షలు,మూత్ర పరీక్షలతొ పాటు గుండె చికిత్స,మరియు స్త్రీలకు సంబందించిన వైద్య సేవలు,అదే విధంగా ఎముకలు,కీళ్ల సమస్యలు వెన్నెముక,కిడ్నీ మూత్ర వ్యాధి థాయ్ రాయిడ్ ఈసీజీ, హిజామా,కప్పింగ్ తెరఫీ తొ పాటు ఇతర వ్యాధులకు సంబందించిన అన్ని రకాల చికిత్సలను ఉచితంగా అందించడం తొ పాటు అన్ని రకాల మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరిగిందని క్యాంప్ లో 250, మంది రోగులు పాల్గొని ఉచిత సేవలు పొందారని అన్నారు. ఇటువంటి ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఉచిత మెడికల్ క్యాంప్ లో సేవలు పొందిన రోగులు మాట్లాడుతూ,మేము పేదరికం లో వేల రూపాయలు,పెట్టి చికిత్స లు చేసుకోలేక వ్యాధులు వచ్చి సతతమత మవుతున్న తరుణం లో ఆయుష్మాన్ ఆయుర్వేదిక్



వారు ఉచితంగా అన్ని రకాల టెస్టులు చేసి మందులు ఇస్తున్నారని తెలిసి ఇక్కడి కి వచ్చి అన్ని రకాలుగా ఉచిత వైద్య సేవలను పొందడం జరిగిందని అన్నారు. అదే విధంగా పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించిన డా, ఖాజా ఖాన్ మరియు,ఎంసికే ఫౌండేషన్ అధినేత ఖలీల్ ఖాన్,ఆసుపత్రి వైద్య బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ నిర్వహణ లో అల్లోపతి డాక్టర్ బి,హరీష్ కుమార్,వైద్య సిబ్బంది శేఖ్,ఆమెర్,ఉదయ్ స్టాఫ్ నర్స్ అమ్రీన్ బేగం,ఇతర సిబ్బంది రోగులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలి
### కోదాడ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే
### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి): ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న ముత్యాలమ్మ తల్లి



అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకోవాలని అమ్మవారి కరుణా కటాక్షంతో పట్టణం అన్ని రంగాల్లో దినదిభివృద్ధి చెందుతుందని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి వెంకటనారాయణ, రామినేని శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, కేఎల్ఎన్ ప్రసాద్, డాక్టర్ బ్రహ్మం, హాస్పిటల్ సూపరింటెంట్ దశరథ, కమిషనర్ రమాదేవి సుశీల రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు..!

### మత్తుకు, ఆన్ లైన్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలి
### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్ రాజు
### ముగిసిన డివైఎఫ్ ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర

మిర్యాలగూడ,ఆగస్టు02,(ప్రజాజ్యోతి): మత్తు పదార్థాలకు, ఆన్ లైన్ బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండి మంచి



భవిష్యత్తునునిర్ణయించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు లు అన్నారు. గంజాయి డ్రగ్స్ నిర్మూలిం చాలని మత్తుపదార్థాలను అరికట్టాలని ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం మిర్యాలగూడలో ముగిసింది. ఈసందర్భంగా శ్రీ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి దేశ పౌరులని అలాంటి యువత చెడు



అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. సరదాల కోసం చెడు అలవాటునునేర్చుకున్నట్లయితే జీవితాలు నాశనం అవుతాయనిసూచించారు. చిన్నప్పటినుంచే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలు ఎదిగేం దుకు యువత కృషిచేయా లని కోరారు. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ లకు దూరంగా ఉండాలని, ఆన్లైన్లో బెట్టింగ్ యాప్లను ప్రభుత్వాలునిషేధించాలని డిమాండ్ చేశారు. మంచిగా చదివి ఉన్నత స్థానాలు ఎదిగి తల్లిదండ్రు ల ఆశయాలను ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రాంతాలలో జరుగుతున్నపరిణామాలను ఎప్పటికప్పుడు యువత అర్థం చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో పెరిగిపోతున్న గంజాయి,డ్రగ్స్ సోషల్ మీడియా యాప్ లపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు యువ చైతన్య సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ దేశంలో యువతను మతం, మతోన్మాదం వైపు మళ్ళించే ప్రయత్నాలు పాలకులు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం రోజు రోజుకి పెరిగిపోతుం దని ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగాల భర్తీ అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని విమర్శించారు. దీనికి తోడు గంజాయి, డ్రగ్స్, సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్ ల ద్వారా యువత జీవితాలను నాశనంచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భూతాన్ని తరిమికొట్టే విధంగా ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి యువత ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిపికొట్టేందుకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్పా రామారావు,సామాజికవేత్త డాక్టర్ మునీర్, సిపిఎం జిల్లా నాయకులు వినోద్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడాల పరుశురాములు, జిల్లా నాయకులు కోడి రెక్క మల్లయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు పతాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పల్లా బిక్షం, వదూద్, శ్రీను నాయక్, ఆశీర్వాదం, రవి నాయక్, నాగేంద్రప్రసాద్, ఐద్వా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఈపాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలి..!

### ఎంఆర్పికి మించి అమ్మితే చర్యలు తప్పవు
### పలు దుకాణాలు తనిఖీ చేసిన అధికారులు

మిర్యాలగూడ, ఆగస్టు 02,(ప్రజాజ్యోతి): దుకాణదారులు ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించినట్లయితే చర్యలు





తప్పవని హెచ్చరించారు ఇంచార్జ్ ఏ డి ఈ సైదా నాయక్ తహసిల్దార్ సురేష్ కుమార్ లు. శనివారం మిర్యాలగూడ మండలం మరియు పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వాటిలో భాగంగా రిజిస్టర్లను, స్టాక్ ను పరిశీలించారు. డీలర్లు స్టాక్ రిజిస్టర్ నోటీస్ బోర్డులు విధిగా నిర్వహించాలని రైతుల నుంచి ఆధార్ కార్డు తీసుకొని ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా విక్రయించాలని సూచించారు. యూరియాను ఎమ్మార్పీకి మించి అమ్మినట్లయితే ఎరువుల యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. మండలంలో యూరియా తగినంతగా ఉందని రైతులు ఎవరూ కూడా యూరియా గురించి సంకోచించవలసిన అవసరం లేదని సూచించారు. యూరియా పక్కదారి పట్టకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని అన్నారు. సమస్య లేదు ఉన్న రైతులు నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

### కార్పొరేట్ కు దీటుగా కోదాడ ప్రభుత్వ వైద్యశాలను తీర్చిదిద్దుతా
### 3 కోట్ల 66 లక్షల రూపాయలతో త్వరలోనే సిటి స్కాన్ ప్రారంభం
### 10 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం
### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్ ,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి): కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 10 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే 3కోట్ల 66 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రం అందుబాటులోకి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డాక్టర్ ముగ్గురు స్టాఫ్ నర్సులతో కలిపి జాతీయ రాబిస్ కంట్రోల్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడంతో పాటు పుట్టుకతో బరువు తక్కువ ఉన్న పిల్లలందరికీ రిహాబిటేషన్ సెంటర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. పేదలకు మెరుగైన వైద్య



సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ దశరథ, కమిషనర్ రమాదేవి,వైద్యులు అభిరామ్, వైష్ణవి, నరసింహ, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు, కమదన చందర్ రావు, మధు, ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు, డాక్టర్ బ్రహ్మం, బాగ్దాద్, భాజాన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన కోటపాటి



**కమ్మర్ పల్లి ఆగస్టు 02,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలం కేంద్రంలోని పసుపు పంట పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన రైతు నాయకుడు కోటపాటి నరసింహం నాయుడు ఉత్తర తెలంగాణ రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని 2007 లో ఢిల్లీలో ని జంతర్ మంతర్ లో నిజామాబాద్ , కరీంనగర్ రైతులతో ధర్నా నిర్వహించిన అనంతరం అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శరత్ పవర్ ను కలిసి వేడుకోగా ఆయన వెంటనే స్పందించి అప్పటి హైదరాబాదులోని %చీ.+% రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చైన్స్ లర్ తో మాట్లాడి పసుపు పరిశోధనా కేంద్రం మంజూరు చేయాల్సిందిగా ఆదేశించిన అనంతరం కమ్మర్పల్లిలో 36 ఎకరాల లో ఏర్పాటు చేయబడింది , కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టీ కల్చర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నడుస్తుంది. దాదాపు 350 ఎకరాల పసుపు రకాలను పండిస్తూ రైతులకు ప్రయోజన కరమైన రీతిలో అధిక కర్కు మెన్ రకాలను సాగు చేస్తున్నారు. పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బోర్లకుంట మహేందర్ మరియు టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్ లు కోటపాటి కి సాగు పద్ధతులను పరిశోధన ఫలితాలను వివరించారు ఈ సంవత్సరం వందలాది మంది రైతులకు అధిక కర్కు మెన్ మరియు అధిక దిగుబడి ఇచ్చి వంగ డాలను పంపిణీ చేసినట్లు గా వివరించారు ఈ సందర్భంగా తాము పోరాడి సాధించుకున్న పరిశోధ నా కేంద్రం సమర్థవంతంగా పనిచేస్తున్న విషయాన్ని గమనించి అక్కడి శాస్త్రవేత్తలను ఇతర సిబ్బందిని అభినందించారు పరిశోధన కేంద్రాన్ని పసుపు రైతులు తరచుగా సంప్రదించి పరిశోధ నా ఫలితాలను అంది పుచ్చుకోవాలని కోరారు కోటపాటి వెంట కొక్కుల విద్యాసాగర్, %యా%. రుక్మాజిలు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేయాలి



**మోర్తాడ్ ఆగస్టు 02(ప్రజాజ్యోతి)** ఈనెల 5న ఆర్మూర్ లోని ఎమ్మార్ గార్డెన్ లో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గిన్నె రవి అన్నారు. శనివారం మోర్తాడ్ కేంద్రంలోనీ అంబేద్కర్ కమిటీ హాల్లో వికలాంగులు వృద్ధులు వితంతువులతో పెన్షన్ దారుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ కుడాల స్వామి ఎం ఎస్ పి సరికల పోశెట్టి పాల్గొని మాట్లాడాలి. పెన్షన్ ద్వారా సమస్యలను తక్షణమే పరిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చేయూత పింఛన్దారుల పెంపు కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల ఐదున ఆర్మూర్ కేంద్రంగా ఎమ్మార్ గార్డెన్ లో చేయుత పెన్షన్ దారుల మహా గర్జన సభకు హాజరవుతున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా కాలయాపన చేస్తూ పెన్షన్ దారులను మోసం చేస్తుందని మండిపడ్డారు. వికలాంగులకు 6000 వృద్ధులు వితంతువులకు 4000 పింఛన్లను తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోనపాల్ సుమన్ డాక్టర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## బాలికల కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించిన డాక్టర్ క్రిస్టిన



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికలపాఠశాల కళాశాల తిరుమన్ పల్లి ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది అవగాహన కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి వైద్యాధికారిని డాక్టర్ క్రిస్టినా మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికాహారపు తీసుకోవాలని తెలిపారు. మానసికంగా మరియు శారీరకంగా పరిపూర్ణంగా ఉన్నప్పుడే అది పూర్తిస్థాయి ఆరోగ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, ఆరోగ్య కార్యకర్త శారద, భానుప్రియ ఆశా కార్యకర్తలు జ్యోతి, ప్రియాంక ప్రమీల పాల్గొన్నారు.

## బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ బోధన్ నియోజకవర్గం అధ్యక్షులుగా చంటీ నియామకం



**ఎడపల్లి ఆగస్ట్ 02 (ప్రజాజ్యోతి)** తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం బోధన్ నియోజకవర్గం అధ్యక్షులుగా నవీపేట్ కు చెందిన చంటీని నియమిస్తున్నట్లు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరివెను సంతోష్ కురుమ తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం నాడు బోధన్ పట్టణంలో నియామక పత్రం అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చంటీ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను ఎన్నుకున్న బీసీ సంఘం జిల్లా నాయకులకు ధన్యవాదలు తెలిపారు. విద్యార్థుల సమస్యలపై నిరంతర%శీ% నా వంతుగా పోరాటం చేస్తానని తెలిపారు. నియామక పత్రం అందజేసిన వారిలో బీసీ నేతలు రవిశంకర్ గౌడ్, మహమ్మద్, కోర్బ శ్రీకాంత్, రమణ, సాయిలు తదితరులు ఉన్నారు.

## జాన్కంపేట్ గ్రామంలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి





**ఎడపల్లి ఆగస్ట్ 02 (ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండలం జానకంపేట గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ శనివారం సందర్శించారు. గ్రామంలో సానిటేషన్ పరిశు భ్రతను పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ దాస్ నాయక్ తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ నర్సరీలో పెరుగుతున్న మొక్కలను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామంలో వర్షపు నీరు నిలవకుండా చూడాలని, అలాగే దోమల నివారణకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు




**మాక్లూర్ ఆగస్టు 2( ప్రజా జ్యోతి)** తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. నాయకులను శనివారం ఉదయం 4.00 గంటలకు అదుపులోకి తీసుకుని మాక్లూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందస్తు అరెస్టులను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అరెస్టయిన వారిలో సుక్కి సుధాకర్,కళ్లెం మోహన్, పూజా నరేందర్,నక్ష చిన్నారెడ్డి, మెట్టు నరేష్,క్రాంతి, ఆలూరు మల్లేష్, శ్రీనివాస్, డాన్ మహేష్, నర్మే నవీన్ తదితరులు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు



**మోర్తాడ్ ఆగస్టు 02( ప్రజా జ్యోతి )** మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ విధానలు మార్చుకోవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ కుమార్ ఉద్యానవన శాఖ అధికారి రాజగౌడ్ లు అన్నారు. శనివారం మోర్తాడ్లో ఆయిల్ పామ్ పంట పైన రైతులకు అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మండలం లో ఆయిల్ పామ్ పంట సాగుకి చాలా అనుకూలమైన నేలలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా ఈ పంట కొనుగోలుకు దళారీ వ్యవస్థ లేదని పంటను కోసిన 24 గంటల లోపున పంట అమ్మడం పూర్తి అవుతుందని అవగాహనా కల్పించారు.గాలివాన గాలిదుమారంలాంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆయిల్ ఫాం పంటకు ఏ ఇబ్బంది ఉండదని తెలిపారు. ఇతర ఏ పంటకి లేని ప్రత్యేకత ఈ పంటకు వుందని, ప్రభుత్వం ఈ పంట కు చట్టం చేయబడి వుందని అమ్మకం కొనుగోలు అంతా చట్ట పరిధి ప్రకారం జరుగుతుందని అన్నారు. ఈ పంట సాగు వల్ల అనేక లాభలు సమాకూరుతాయని పంట దిగుబడి 4వ సంవత్సరం నుండి మొదలై 35 నుండి 40 సంవత్సరాల వరకు ప్రతి 15 రోజులకీ ఒకసారి దిగుబడి ఇస్తుందని అవగాహనా కల్పించారు. పైగా మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలు సాగు చేసుకొని ఆదాయం పొందవచ్చని తెలిపారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు ఒక ఎకరానికి నాలుగు వేల రెండు వందల వంతున 16వేల ఎనిమిది వందల రూపాయిలు ప్రభుత్వం పెట్టుబడి సహాయ రూపంలో అందిస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం లో బాగంగా కూడ మొక్కలు నాటుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గుంత తీసి మొక్క నాటడం,మొక్క రవాణా ఖర్చుతో పాటు గా 3 సంవత్సరాల వరకు ఎరువులు మరియు నిర్వహణ ఖర్చు కూడా ఇస్తారని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలను తొంబై శాతం రాయితీ తో కేవలం 20 రూపాయలకి ఒక మొక్క చొప్పున ఎకరానికి 50 మొక్కలు వంతున ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇంతే కాకుండా ఈ పంటకు బిందు సేద్య పరికరాలు ఎనబై నుండి వంద శాతం వరకు సబ్సిడి ద్వారా అందుస్తున్నమని అన్నారు..కూలీల అవసరం అంతగా ఉండదని మన మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇప్పటికే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అవగాహన కల్పించారు. పంట సాగుకు రైతులు ముందుకు రావాలని వారి దగ్గరలోని వ్యవసాయ శాఖ ఏఇవో ను గానీ,ఏపీ ఓ ను గానీ, సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ ఆదికారి శ్రీలత ప్రేనిక్యూ కంపెనీ మేనేజర్ సాయికిరణ్, క్లస్టర్ అధికారి ప్రేమసింగ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్‌ల పరిస్థితి ఏంటి అయ్యా



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో50 కుటుంబాలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వడం అయినది ఇల్లు ఇచ్చింద్రు పట్టాలి ఇవ్వడం మరిచిన్రు ఇప్పుడు అయ్యా మా పరిస్థితి చూస్తే అఘోర పరిస్థితి ఏ ప్రభుత్వం వచ్చినా మమ్మల్ని ఆదుకునే దిక్కే లేదు మాకు పట్టాలి ఇప్పించండి అయ్యా మా ప్రభువు మాకు ఇల్లు ఇచ్చింద్రు పట్టాలు మరిచిన్రు తాగడానికి నీళు లేక కరెంటు లేక మమ్ములను పట్టించుకునే వారు లేక మేం పడే అవస్థలు ఇంత అంతా కాదయ్యా మమ్మల్ని పట్టించుకోండి మా ప్రభు కావున మాయందు దయతల మాకు ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి మా ఇండ్లకు విద్యుత్ శాఖ ద్వారా విద్యుత్ మీటర్లు విద్యుత్ సరఫరా కొరకు కరెంట్ స్తంభాలు ఇప్పించి మమ్మల్ని ఆదుకోమని ఈ ప్రభుత్వాన్ని వేడుకొనడమైంది మాకు కరెంటు ఇప్పిచ్చి మమ్మల్ని ఆదుకోమని ఎమ్మార్వో ను ఏఈని కోరడమైనది మాకు కరెంటు మీటర్లు రెప్పించి మా డబుల్ బెడ్ రూమ్ లకు సరిపడా బోర్ వేయిస్తారని పలుమార్లు విన్నవించుకున్న మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేక పాయె అయ్యా ఇకనైనా మమ్మల్ని కరుణించి మాకు పట్టాలు ఇప్పించాలని కోరుతున్నాము ఈరోజు ఎమ్మార్వో ను కలవడం అయినది తక్షణమే ఆయన స్పందించి నాపై అధికారులకు తెలియజేస్తానని ఎమ్మార్వో చెప్పడమైనది ఈ కార్యక్రమంలో సిహెచ్ సాయ గౌడ్ లకవత్ రాందాస్ రాంబాబు గంట రాజేందర్ ముని పుష్ప ఎస్.కె సెమినావేగం మీనా దాసు సాయిలు బిక్షపతి రాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు







**ఎడపల్లి ఆగస్ట్ 02 (ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శనివారం బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జానకంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మొక్కలను నాటరు. తదనంతరం మంగళ్పహాడ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు, స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొని బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి, జైతాపూర్ సహకార సంఘాల అధ్యక్షులు పోల మల్కారెడ్డి, బోధన్ ఏఎంసి డైరెక్టర్ కరూటూరి సత్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈర%శీ%టి లింగం, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్ర సంజయ్, తానకలాన్, ఎడపల్లి మండలాల మాజీ సర్పంచులు శంకర్ నాయుడు, పాల్దా భాస్కర్ రెడ్డి, అమానుల షరీఫ్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బొబ్బిలి శ్రీనివాస్,గాంధారి హనుమంత్ రెడ్డి, పరిగే సాయిలు, గాంధారి అనిల్ రెడ్డి, కట్నపల్లి రాజాగౌడ్,గాండ్ల గంగాధర్, బంజా కామప్ప, టి.రవీందర్ రెడ్డి, మైదం ప్రతాప్ రెడ్డి, కృష్ణ రెడ్డి మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవం



**ఆర్మూర్ ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోషణ అభియాన్ పోషణ మాసం లో భాగంగా ఐసిడిఎస్ శాఖ నిర్వహణలో భాగంగా సామూహిక అన్నప్రాసన తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు.అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లి నుండి వచ్చే ముర్రా పాలు ఎంతో శ్రేష్టమైనవిగా ఉంటాయని పుట్టిన పిల్లలకు శక్తిని అందిస్తుందని ఎవరు కూడా పుట్టగానే డబ్బా పాలు ఇవ్వద్దని తల్లిపాలే పుట్టిన పిల్లలకు పట్టిస్తే ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ఆర్మూర్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ నళిని, ఏరియా ఆసుపత్రిలో బాలింతలకు గర్భవతులకు అవగాహనకల్పించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు ఏరియా ఆసుపత్రి నర్సులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్ పాస్పోర్ట్ లాంటిది: షబ్బీర్ అలీ



**బిక్కనూరు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు యొక్క ప్రాముఖ్యతను గురించి తెలుపుతూ ఆసుపత్రికి వెళితే రేషన్ కార్డు ద్వారా ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని, పిల్లల ఫీజులో రాయితీ కోసం రేషన్ కార్డు అడుగుతున్నారని, కాబట్టి కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికి రేషన్ కార్డు అందివ్వడం అందులో భాగంగా ఈరోజు బిక్కనూరు మండలంలో 284 కొత్త రేషన్ కార్డు లు మంజూరు కాగా, 111 మందికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది . అదేవిధంగా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయం దిశగా నడపాలని కాంగ్రెస్ కార్యకర్తలకి దిశా నిర్దేశం చేశారు.అలాగే రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తరఫున రేషన్ డీలర్లు వినతి పత్రాన్ని సమర్పించారు.అందులో తమకు 5000 గౌరవ వేతనాన్ని చెల్లించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీత దేవి ,మరియు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, కామారెడ్డి గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి , ఎడ్ల రాజిరెడ్డి ,ఇంద్రకరణ్ రెడ్డి, గాల్ రెడ్డి, దయాకర్, లింగారెడ్డి, బీసీ సంక్షేమ సహాయ కార్యదర్శి గుడిసె చిన్న యాదగిరి , మరియు రేషన్ లబ్ధిదారులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం



**భిక్కనూరు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాప శివరాములు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల 42% అమలు అయ్యేవరకు నిరాహార దీక్షలు, రాస్తారోకలు, ధర్నాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అలాగే ఈ నెల 4నుంచి బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో చేపట్టే నిరాహార దీక్షలో బీసీలంతా మద్దతు తెలుపుతామని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి గుడిసె చిన్న యాదగిరి, జిల్లా విద్యార్థి అధ్యక్షుడు నాగరాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు





**భిక్కనూరు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ యమీమా,ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ ఆదేశాల మేరకు రామేశ్వర్ పల్లి, ఇసనపల్లి గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి.ఇందులో భాగంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ ముర్రుపాలు లో ఉండే పోషక విలువలను గురించి , బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గురించి, తల్లిపాలు తాగడం ద్వారా పిల్లల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సూచించడం జరిగింది.అదేవిధంగా పిల్లలకు టీకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం రామేశ్వర్ పల్లి లో వైద్యాధికారి అమిత , ఏఎన్ఎం మాధవి, ఆశా కార్యకర్తలు నిర్వహించారు.అలాగే ఇసన్న పల్లి గ్రామంలో ప్రశాంత్, యశోద, ఆశా కార్యకర్తలు నిర్వహించారు.

## ఘనంగా పోచమ్మ బాలమ్మ,
### పోతురాజుల విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాల వేడుకలు





**జహీరాబాద్,ఆగస్టు 02( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం హౌసింగ్ బోర్డ్ వెంకటరమణ కాలనీలో నూతనంగా నిర్మించబడిన ఆలయంలో పోచమ్మ, బాలమ్మ, పోతురాజుల విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం విగ్రహాల ఊరగింపు హోమంపూజా కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆయా దేవతల పూజ చండీయాగం విగ్రహాల జలాధి వాసం నిర్వహించారు. ఈ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీ దేవగిరి మహారాజ్ ఆదిలక్ష్మి ఆశ్రమము డాక్టర్ బసవలింగ అవధూత గిరి మహారాజ్ లో పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమ మారాజులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని భక్తులకు తెలిపారు. పోచమ్మ, బాలమ్మ పోతురాజుల విగ్రహాలు హౌసింగ్ బోర్డ్ పోచమ్మ మందిరంలో ప్రతిష్టించడం చాలా ఆనందనియమని తెలిపారు. భక్తులకు వివిధ ఆశ్రమ మహారాజులు పలు ప్రవచనాలు వినిపించారు. చుట్టుప్రక్కల కాలనీవాసులు ఉదయం అమ్మవార్లకు ప్రతి ఇంటి నుండి తీసుకువచ్చి అమ్మవారిలకు నిరాభిషేకం నిర్వహించారు. అనంతరం దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు. ఆదివారం నాడు పోతురాజులచే బోనాల ఊరేగింపు ఉంటుందని ఆలయ నిర్వాకం తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు అధిక ఖర్చు వద్దు

- లబ్ధిదారులు ఇచ్చే డబ్బులు సద్వినియోగం చేసుకోవాలి
- రామాయంపేట మండలం దంతపల్లిలో కలెక్టర్ సందర్శన
- అంగన్వాడి ప్రాథమిక పాఠశాలల తనిఖీలు
- ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**ప్రజా జ్యోతి రామయంపేట ఆగస్టు 2** ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం అందిస్తున్న నిధులతో కట్టుకోవాలని పేద ప్రజలు అప్పులు చేసి ఎక్కువ ఖర్చులు చేసుకోదని మెదక్ జి ల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు ఆయన రామాయంపేట మండలంలోని దంతపల్లి గ్రామాన్ని ఆ కస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ఆయన కిషన్ తండా దంతపల్లిలబ్ధిదారుల ఇల్లు పరివేక్షించి లబ్ధిదారులకు హితువు పలికారు దంతపల్లి అంగన్వాడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను పాటలను చదివించి పరీక్షించారు ఈ కార్యక్రమంలో రామాయంపేట మండల ఎంపీడీవో షాజీలోద్దీన్ దంత పల్లి గ్రామ కార్యదర్శి మాధవి కిషన్ తండా గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లుపేట రోడ్డు మరమ్మతుల కోసం బీజేపీ నేతల విజ్ఞప్తి




**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండలంలోని ప్రజల రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని టేక్మాల్ నుండి ఎల్లుపేట వరకు రహదారి మరమ్మతుల కోసం భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో ఎంపీడీఓ రియాజుద్దీన్ కు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బేగరి శంకర్ మాట్లాడుతూ..ప్రతిరోజూ వందలాది ప్రజలు ప్రయాణించే ఈ రహదారి పూర్తిగా పాడైపోయింది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతులను చేపట్టాలని అని అన్నారు. అదేవిధంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ సిద్ది రాములు మాట్లాడుతూ.. టేక్మాల్ నుండి ఎల్లుపేట దాదాపుగా 6 నుండి 7 కిలో మీటర్ ఉంటుంది కానీ రోడ్డు బాగు లేక వేరే రూట్లో 15 కిలో మీటర్ తిరిగి రావాల్సివస్తుంది, "ప్రజల నిత్య ప్రయాణ మార్గం కావడంతో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.గిరిజన ప్రాంతాలను కలుపుతున్న ఈ మార్గాన్ని నిర్లక్ష్యం చేయడం శోచనీయమైన విషయం అని అన్నారు. ప్రజల అవసరాలే బీజేపీకి ప్రథమ ప్రాధాన్యం ఈ రహదారి సమస్య పరిష్కారం ర్తిచేసే వరకు మా పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్యానాయక్, ఉపాధ్యక్షులు మోహన్,మండల ప్రధాన కార్యదర్శి చావన్ సేనాపతి, కార్యదర్శి దుర్గాప్రసాద్, సర్మన్ కుంటా తాండ బూత్ అధ్యక్షులు మారుతీ కుమార్, దన్నూరా బూత్ అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు రాములు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర కలిగిన రామాలయంను ఎండోమెంట్‌ల కలపడం ఏంటి..?

- భక్తుల మనోభావాలు దెబ్బతీయద్దు - జీవోను వెంటనే రద్దు చేయాలి - మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్







**మెదక్ (ప్రజాజ్యోతి)** మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేయడం దుర్మార్గమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు.శనివారం జిల్లా కేంద్రం లోని 49 సంవత్సరాల నుండి ప్రత్యేక పూజలందుకుం టున్న రామాలయంను కక్ష పూరితంగా దేవాదాయ శాఖ గుట్టు చప్పుడు కాకుండా అధీనం లోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆలయం ముందు మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్ తో కలిసి భైటాయించి నిరసన చేపట్టారు.దేవాదాయ శాఖ అధికారులు జారీ చేసిన జిఓ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నో ఏండ్ల చరిత్ర ఉన్న దేవాలయాలను పరిరక్షించేందుకు అఖిల పక్షం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న జీవోను రద్దు చేయక పోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమము ఉధృతం చేస్తామన్నారు.కేవలం కక్ష సాధింపు చర్యలతోనే రామాలయం ను దేవాదాయ శాఖలో విలీనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాల అభివృద్ధి పేరా ప్రభుత్వం స్వాదీనం చేసుకోవడం విడ్డురంగా ఉందన్నారు.రాజకీయ కక్ష్య సాధింపులో భాగంగా భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దన్నారు.మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయాన్ని దేవాదాయ శాఖ అధికారులు దేవాదాయ శాఖలో విలీనం ను నిరసిస్తూ మెదక్ మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి పట్టణం లోని రామాలయం గుడి ముందు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించగా పోలీసులు చేరుకొని విరమింపజేశారు. నిరసన లో యువ న్యాయ వాది జీవన్ రావ్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, ఆంజనేయులు, బండ నరేందర్,అంజగౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోగాలకు ప్రమాదకరంగా మారిన చెట్లు

- కార్బస్డయాక్సైడ్ ఉత్పత్తి చేసే మొక్కలు
- మంచి చెడు తెలుసుకోలేని స్థితిలో అధికార వర్గం
- గుడ్డిగా అనామిక చెట్లను విష హర మొక్కలను నాటుతున్నారు
- ప్రజల ఆరోగ్యానికి తూట్లు పట్టించుకోని అధికారులు



**ప్రజా జ్యోతి రామయంపేట ఆగస్టు 2** గతంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పరిసరాల్లో ఉండే వేప రాగి మర్రి మొక్కలు లాంటివి కాకుండా విదేశాల నుండి హైబ్రిడ్ విత్తనాల ద్వారా అనేక రకాల మొక్కలను ప్రభుత్వము అధికారులు పట్టణ ప్రాంతాల్లో పల్లె ప్రాంతాల్లో కూడా రోడ్ల మధ్యలో నాటడం జరిగింది రాక్షస రాజులైన ప్రజలకు ఆరోగ్యాన్ని ఫలాలనిచ్చే వృక్షాలను నాటినట్లు మనకు పురాణాలు ఇతిహాసాలు తెలుపుతాయి కనీసం ఆ చెట్టు పూర్వత్వాలు తెలుసుకోకుండా చెట్టును నాటడం అవివేకం గత 50 సంవత్సరాల క్రితం కూడా మన చుట్టూ మొక్కల రూపంలో విరివిగా కనిపించే నక్షత్ర వయ్యారిభామని పేరుతో పిలిచే ఈ మొక్క 1960లో భారతదేశానికి అమెరికా వారు గోధుమ రవ్వ విద్యార్థులకు అందించడానికి పంపించినప్పుడు అందులో కలుపు మొక్క గా వచ్చి ఈరోజు మన పరిసరాల్లో పుప్పటితో శ్వాస సంబంధమైన వ్యాధులు విషపూరితమైన వాతావరణం ఏర్పరుస్తుంది ఈ పర్యావరణ శాస్త్రజ్ఞులు ఎంతగా చెప్పినా ఇప్పటివరకు పట్టించుకోలేదు వీటి వల్ల పెంపుడు జంతువులకు మానవులకు కూడా శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయని తెలిపిన అధికారులు అధికార నాయకులు ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు అదేవిధంగా గత ప్రభుత్వంలో హరితహారం పేరుపై పరిసరా కానీ పెట్టకుండా విదేశాల నుండి హైబ్రిడ్ విత్తనాలతో అనేక రకాల పువ్వులు పూసి తొందరగా పెరిగే చెట్లను పట్టణాలలో పల్లెల్లో రోడ్ల మధ్యలో నాటించడమే కాకుండా అధికారికంగా దానికి నీరు పోసి నాటి స్థానిక సంస్థలు ఎంతో ప్రయాసతో పెంచుకున్నారు. ఈ మధ్యకాలంలో కోనో కార్పస్ ఇవి విదేశాల్లో ఎంతో విషపూరిత వల్ల భారతదేశానికి విత్తనాలు వేసి ఇక్కడ ప్రజలను విషపూరితనం చేస్తున్నారు తెలువదని కాదు మనం ఒక పదార్థాన్ని తీసుకునేటప్పుడు సామాన్య మానవుడు కూడా దాని గురించి తెలుసుకొని మంచిదైతే వాడుకుంటాడు లేకుంటే వదిలేస్తాడు వృక్ష వ్యవసాయ శాస్త్రవేత్తలు విశ్వరూక్షాలు ఆరోగ్య వృక్షాలను తెలియకపోవడం విచారకరం దీనిపై ఎన్నోసార్లు వార్త పత్రికల్లో టీవీ ఛానల్ లో ముత్తుకున్న ఇప్పటివరకు పట్టించుకోకపోవడం శోచనీయం ఆరోగ్యాలని దెబ్బ తీసే ఇలాంటి చెట్లను నాటి ప్రజల ఆరోగ్యాలకు కారణం అవుతున్న వారిపై ఎలాంటి చర్యలకు అర్థం కావాలి కనీసం చేసిన పొరపాటును సరిదిద్దుకొని ఆ చెట్లను తొలగించవలసిన అవసరం జిల్లాస్థాయి అధికారుల నుండి స్థానిక సంస్థలు కూడా యుద్ధ ప్రాతిపదికన ఈ మొక్కలను తొలగించుకుంటే మునుమందు ఆరోగ్యాలు పూర్తిగా దెబ్బతింటాయని పర్యావరణ అంటున్నారు అధికారులు నిర్లక్ష్యం వీడి అకారణమైన వృక్షాలను తొలగించాలని ప్రజలు పర్యావరణవేత్తలు తెలుపుతున్నారు ఇలా కాకపోతే ఆరోగ్య పరిరక్షణపై ముందుకు వెళ్లడానికి పర్యావరణ వేత్తలు సిద్ధమవుతున్నారు స్థానికంగా మున్సిపాలిటీ పరిధి నుండి గ్రామపంచాయతీ వరకు ఈ విషపూరిత చెట్లు నాటడానికి కారణం ఎవరైతే కారణమయ్యారు వారే వీటిని తొలగించవలసిన అవసరం ఉంది ఏమి నిర్లక్ష్యం వహించిన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రజలు పర్యావరణ వేత్తలు అంటున్నారు

## భస్మహారతిలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనండి

**కల్హే ర్/ నారాయణఖేడ్ 2 ఆగస్టు. ప్రజా జ్యోతి** పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో గల అత్యంత మహిమాన్వితమైన శక్తివంతమైన బ్రహ్మ సూత్రం కలిగిన ఏకైక శివలింగం శ్రీ భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వర దేవాలయంలో శ్రావణ 2వ సోమవారం సందర్భంగా ఆగస్టు 4 సోమవారం సాయంత్రం 6 గంటలకు భస్మహారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు, బ్రహ్మశ్రీ మలమంచి గురురాజు శర్మలు శనివారం ఒక ప్రకటనలో. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైందని భస్మహారతిలో భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పరమేశ్వరుని కృపాకటాక్షాలు పొందాలని కోరారు. భస్మ హారతి అనంతరం కొక్కుల జోత్స శంకర్, శ్రీ సంగమేశ్వర షాపింగ్ మాల్ నారాయణ్ ఖేడ్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఈత చెట్ల పెంపకానికి గౌడన్నలకు భూములు ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి - జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి రమేష్ గౌడ్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** అమరవీరులు యాధిలో గీతన్నలకు ఎన్నికలలో ఇచ్చిన హా మీదను నెరవేర్చాలని సామాజిక చైతన్య యాత్ర లో జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుండి 18 వరకు జిల్లా వ్యాపితంగా నిర్వహిస్తున్న అమరవీరులయాదిలో గీతన్నల సామాజిక చైతన్య యాత్రను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న, మహాత్మ జ్యోతిరావు పూలే, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి అక్కడి నుండి మల్కాపూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ యాత్రకు ముఖ్య అతిధిగా కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్. ఆశన్న గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈత తాటి చెట్ల పెంపకం కు ప్రతి కల్లుగీత సొసైటీలకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని వాటి సంరక్షణ కోసం డ్రిప్పు బోరు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న గీత కార్మికులకు గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కొండాపూర్ మండలం ముని దేవునిపల్లి. మాందాపూర్ అలియాబాద్ గ్రామాలలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్న కల్లుగీత సొసైటీలకు ఎందుకు ఇవ్వడం లేదని ఆ యొక్క భూమిని బడా కాంట్రాక్టర్లకు ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పడం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తుందని. వారు అన్నారు. ఆ యొక్క భూమిని జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలకు ఈత తాటి చెట్ల పెంపకం కోసం జీవో 560 ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్న సామాజిక చైతన్య యాత్ర.కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన వారినిగుర్తు చేసుకుంటూ గౌడ, గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లాలో సామాజిక చైతన్య యాత్ర నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆగస్టు 2 న బొల్లగాని పుల్లయ్య వర్ధంతి రోజు పురస్కరించుకొని గొల్లపల్లి గ్రామంలో ప్రారంభమైన ఈ యాత్ర జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18 న సంగారెడ్డిలో ఈ యాత్ర ముగుస్తుందన్నారు. జిల్లాలోని గౌడ, కల్లుగీత కార్మికులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957 లోనే 67 సంవత్సరాల క్రితమే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం, తొట్ల మల్సూర్ , బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టిఎఫ్ టీల ఏర్పాటు , చెట్టుపై గీత కార్మికునికె హక్కు ఎక్సిగ్రేషియా, పెన్షన్ తదితర సాధించుకోవడం జరిగింది. కల్లుగీత వృత్తి పై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమలాభాల కోసం లిక్కర్, థమ్స్ అప్ కోకో కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారు. ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ఈత చెట్లు ఉన్నాయి. కల్లు తో పాటు నీరా మరియు తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్ గ్రేషియా 10 లక్షల కు పెంపు, సొసైటీ కి 5 ఎకరాల భూమి, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని ఇచ్చిన తదితర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలని, హైదరాబాదులోని నీరా కేఫ్ ను టెండర్ వేసి వచ్చిన ఆదాయంతో గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని అన్నారు. ఈ యాత్రల సందర్భంగా ప్రమాద నివారణకు తీసుకోవలసిన చర్యలు, కాటమయ్య రక్షణ కవచం ప్రాధాన్యత, ఆరోగ్య సంరక్షణ , స్ఫూర్తిదాతల జీవిత విశేషాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అమరవీరుల స్ఫూర్తితో రాబోయే రోజులలో కల్లుగీత వృత్తి రక్షణ కోసం గీతకార్మికుల ఉపాధి కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం ఉద్యమిస్తామని ఈ ఉద్యమంలో గౌడ సోదరులు గీతా కార్మికులు వృత్తి శ్రేయోభిలాషులు గౌడ ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎస్ రమేష్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, నాగరాజు గౌడ్,రామా గౌడ్, వెంకటేశం గౌడ్, కుమార్ గౌడ్, మల్కాపూర్ టిటిసిఎస్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, గొల్లపల్లి టిటిసిఎస్ అధ్యక్షులు అనంతయ్య గౌడ్,బాలా గౌడ్ రామకృష్ణ గౌడ్,వెంకటేశం గౌడ్, నరేందర్ గౌడ్, రవి గౌడ్, నరసింహాగౌడ్, అనంతరామ్ గౌడ్, వెంకటయ్య గౌడ్,నరేష్ గౌడ్,కృష్ణ గౌడ్,కిరణ్ గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉప సభాపతి రామచంద్రనాయక్‌కు సేవాలాల్ సేన సత్కారం

– బంజారా కమ్యూనిటీ సేవలపై అభినందనలతో ఘనంగా సత్కారం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 2(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఉప సభాపతి డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సభావత్ రామచంద్రనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. రాజధాని హైదరాబాద్ బంజారా భవన్ లో తెలంగాణ అర్చకుల నూతన కార్యవర్గ నిర్వహించిన సమావేశానికి ఉపసభాపతి రామ్ చంద్రునాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా అంకితభావంతో అటు పార్టీని ఇటు బంజారా నాయకుల సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వివరాలను, కట్టుబాట్లను, మరువద్దంటూ జాతి కోసం మరియు బంజారా కమ్యూనిటీ హాల్ సేవాలాల్ ఆలయ కమిటీ కోసం నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తించి రామచంద్రనాయక్ అభినందిస్తూ గౌరవపదంగా బహుమతి బహుకరించారు. పార్టీ కోసం, ప్రజల కోసం , జాతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వారికి పార్టీ గుర్తించి తగిన గుర్తింపు తప్పక లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాజీ మంత్రివర్యులు బంజారా గాంధీ రవీందర్ నాయక్, తెలంగాణ సంస్కృతిక సారథి గద్దర్ కూతురు వెన్నెల, లంబడి పోరాట హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఎస్టి కమిషనర్ నెంబర్ బలరాం నాయక్,ఆల్ ఇండియా బంజారా సంగం జాతీయ అధ్యక్షులు జగన్ నాయక్ మరియు తెలంగాణ బంజారా అర్చకుల సంఘం అధ్యక్షులు బోజు మహారాజ్ , నిత్య బాల బ్రహ్మచారి ములుగు పిఠాధిపతి కిషన్ మహారాజ్, దుర్గా దాస్ మహారాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డీఎల్ఎఫ్ రోడ్డుపై అక్రమ నిర్మాణాల తొలగింపు

– శేరిలింగంపల్లి ఏసిపి వెంకటరమణ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్



**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి సర్కిల్–20 పరిధిలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, శనివారం డీఎల్ఎఫ్ రోడ్డుపై ఏర్పాటు చేసిన అక్రమ షెడ్లు, నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. ఇల్లు, షాప్, సంస్థలపేరుతో రోడ్డుపై వేసిన తాత్కాలిక కట్టడాలు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే రీతిలో నిలిపిన షెడ్లు, ఫెన్సింగ్‌లను ఎలాంటి నోటీసులు లేకుండానే అనూహ్యంగా జిహెచ్ఎంసి అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా ఎసిపి వెంకటరమణ మాట్లాడుతూ ....ప్రజలకు ఇబ్బందులు కలిగించే అక్రమ నిర్మాణాలను ఏ రూపంలోనూ ఉపేక్షించబోము. రహదారులపై ఎవరు ఆక్రమణలకు పాల్పడినా కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అక్రమాలకు పాల్పడిన ఎంతటి వారైనను కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ చర్యల్లో గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసుల సహకారం విశేషంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. పౌరుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఉండే విధంగా ప్రతి శనివారం స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## బీసీ లను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగష్టు 2 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ బీసీ లను మోసం చేసింది అని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రేమ్ కుమార్ ముదిరాజ్ అన్నారు. నగరంలోని ఇందిరాపార్క్ వద్ద భాజపా ఓబీసీ మోర్చా మహా ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యం లో బీజేపీ ఓబీసీ మోర్చా పిలుపు మేరకు మహా ధర్నాలో పాల్గొనడానికి కంటోన్మెంట్ ఒకటవ వార్డు అధ్యక్షుడు రాకేష్ అద్వర్యంలో శనివారం బోయినపల్లి నుండి కార్యకర్తలు ధర్నా చౌక్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ చైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్ లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. బీసీ హక్కులను ఎంఐఎం పార్టీ హరిస్తోందని, కాంగ్రెస్ కాలరాస్తోంది అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలు పోరాడాల్సిన అవసరముందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మరో ఉద్యమం తప్పదు అని ఆయన అన్నారు కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బీజేపీ శంకర్ దత్తాత్రేయ, శివరాజ్ సునీత, లక్ష్మణ్, రామారావు, శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాల్గున్నారు.

## అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారామే నా ధ్యేయం

– ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 2(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే కలిసేందుకు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులకు తన క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ స్వయంగా వారి సమస్యలను తెలుసుకుంటూ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించేందుకు కృషి చేస్తున్నారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే తాము జరుపుకునే శుభకార్యక్రమాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజవర్గం నుండి వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఏం వెలగబెట్టారు అని పాదయాత్ర చేస్తున్నారు

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్



**పరిగి, ఆగష్టు 02 (ప్రజాజ్యోతి) :** స్థానికల ఎన్నికల కోసం మరో నాటకాన్ని తెరలేపే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తుందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణములోని తన నివాసంలో శనివారం మాజీ కొప్పుల మహేశ్ రెడ్డి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్ తో కలిసి ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక ఎన్నికల కొరకు జనహిత పాదయాత్ర పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసం చేస్తుందని అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణ రాష్ట్రనికి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం తలపడుతున్నదని అన్నారు. పరిగి నియోజకవర్గంలో మహిళలు అందరూ కలిసి మహాలక్ష్మి పథకం 2500 రూ, కోసం నూతన అకౌంట్‌ని ప్రారంభించారని మహిళల అకౌంట్‌లో డబ్బులు ఎప్పుడూ వేస్తారు అని మహిళలు ఎదురు చూస్తున్నారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద పార్టీ సోషల్ మీడియా పైన అధికార పార్టీ నాయకుల అండతో పోలీసుల కేసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. 6 గ్యారెంటీల అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల తరుపున పోరాడుతాం అని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎంపిలలు, బీజేపీ ఎంపిలు, గెలిచిన నాటి నుంచి, నేటి వరకు ఏం సాధించి తీసుకొచ్చారని తెలంగాణ రాష్టానికి మహేశ్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. 50 ఏళ్లుగా అధికారంలో ఉండి, ఉన్న తెలంగాణ రాష్టాన్ని ఉడగొట్టి, తెలంగాణ రాష్ట్ర యువతను ఆత్మహత్యల పాలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి సొంతం అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, ఒక్కసారి తప్పుడు వ్యక్తికి ఓటు వేసి మోసపోతే 5 సంవత్సరాలు అనుభవించాల్సి వుంటుందని ప్రజలకు తెలిసిందన, ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు అని, బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన రాబోయేది కెసిఆర్ ప్రభుత్వం అని, తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరవేస్తాం అని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా ఉంటానని, ఎవరికి ఏం ఇబ్బంది కలిగించిన నేను ఉన్నానని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. ఆనంతరం వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రజల తరుపున బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. 2023 ఎన్నికల సమయం నుంచి, నేటి వరకు వంద రోజుల్లో అమలు చేస్తాం అని చెప్పిన 6 గ్యారెంటీలు తెలంగాణ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎంపిపి అరవింద్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, బిఆర్ఎస్ పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, రవి కుమార్, ఎదురే కృష్ణా, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, పరిగి నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 100 కోట్లతో ఆలయ అభివృద్ధి

వెంకటేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్



**కొడంగల్ ఆగష్టు 02 ప్రజాజ్యోతి :** 100 కోట్ల వ్యయంతో దేవాలయ పునరాభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ తెలిపారు. శనివారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావ్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ధార్మిక సలహాదారులు గోవింద్ హరిలతో కలిసి దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ కొడంగల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ... కొడంగల్ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆగమశాస్త్రం ప్రకారం ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం పూర్తిస్థాయిలో తిరుపతి తరహాలో ఆగమ శాస్త్రం ప్రకారం దేవాలయ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, కోనేరు అభివృద్ధి, ప్రసాదం కౌంటర్ల ఏర్పాటు తదితర పనులను చేపట్టి త్వరలో పనులు పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ అధికారులతో కలిసి దేవాలయ పునరాభివృద్ధిలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న వారికి ఇండ్ల స్థలాలను కేటాయించిన లేఅవుట్ చేసిన ప్రాంతం, గోశాల, కోనేరును సందర్శించారు. పర్యటనలో భాగంగా శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయమును సందర్శించుకున్న క్రమంలో వేద పండితులు ప్రిన్సిపల్ సెక్రెటరీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వామి వారి శాలువాతో వారికి ఘనంగా సత్కరించారు. అనంతరం దేవాలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా దేవాలయ నిర్మాణంతో పాటు వివిధ సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి వాస్తు శిల్పి సత్యనారాయణ మూర్తి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ విజయ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, దేవాలయ ఇ.ఓ.రాజెందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్ గుప్తా, నందారం వెంకటరత్నం గుప్తా తదితర ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్

– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతలలో ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్, జిహెచ్ఎంసీ వివిధ శాఖల అధికారులతో కలిసి తెల్లవారుజామున ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా పర్యటించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్లు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లోని చెత్తను, మురుగు కాలువలను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఆకతాయిలు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగ వెంటనే సంబంధిత అధికారులకు ఎటువంటి సమస్య తలెత్తకుండ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవ్ లో భాగంగా స్థానిక ప్రజలకు అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించాలని కార్పొరేటర్ సూచించారు. ప్రజలందరూ పరిశుభ్రత బృందాలకు సహకరించాలని, పబ్లిక్ ప్రదేశాల్లో వ్యర్థాలను వేయవద్దని, పరిశుభ్రమైన వాతావరణం వ్యాధులను వ్యాప్తిని అరికట్టేందుకు, ప్రజారోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని స్థానికప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసీపి వెంకట్ రమణ, జిహెచ్ఎంసీ కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్, ఏంటమలజీ ఏఈ తనూజ, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళవెంకటేశ్వర్లు, పురం విష్ణువర్ధన్ రెడ్డి, సౌజన్య, సారయ్య గౌడ్, శానిటేషన్ స్టాఫ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.






# శానిటేషన్ జిహెచ్ఎంసి అధికారులారా ఒక్కసారి ఇక్కడ చూడండి

– వెంకట్ రెడ్డి కాలనీ లింగంపల్లి గ్రామము వెళ్లే దారి చెత్త కంపుతో నిండినది
– ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు వెంకట్ రెడ్డి కాలనీవాసులు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో వెంకట్ రెడ్డి కాలనీ లింగంపల్లి గ్రామం వెళ్లే దారిలో అక్కడ చెత్త చెదారము వేసి కంపు కొట్టిస్తున్నారని వెంకట్ రెడ్డి కాలనీవాసులు తెలిపారు. ఇక్కడ స్వచ్ఛ ఆటోలు ఉన్నా వాటిలో వేయకుండా మనుషులు నడిచే దారిలోనే వేస్తారు. వీరే కాకుండా ఆ చెత్తను చూసి అటువైపు బండ్లపై వెళుతున్న వారు అక్కడ చెత్త వేస్తున్నారని వెంకట్ రెడ్డి కాలనీవాసులు మండిపడుతున్నారు. ఎక్కడినుండో అటు పోయేవారు కూడా చెత్తను చూసి ఆ చెత్తలో పడస్తున్నారు. అక్కడ త్రాగునీటి సరఫరా చేసే మ్యాన్ హోల్ పైపును కూడా చూడకుండా ఆ మ్యాన్యువల్‌లో చెత్తాచెదారం వేస్తున్నారు. ఆ మంచి నీటి వాలుపై కూడా చెత్తాచెదారంతో నిండిపో యింది. అందువలన ఈ ప్రదేశంలో పరిశుభ్రముగా ఉంచవలసిన బాధ్యత ఇక్కడ నివసించే ప్రజల అందరి పైన ఉన్నది. ఇక్కడ ఎవరిని చెత్తాచెదారం చెడు పదార్థాలను వేచినతగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. పైన వివరించిన హెచ్చరికలను అతిక్రమించిన వారిపై జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. బస్తీలలో కాలనీలలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వలన ఆ చెత్త కుళ్ళి దోమలు ఈగలు చేరి మలేరియా డెంగు వంటి విష జ్వరాలు వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. అటు లింగంపల్లి గ్రామం వైపు వెంకట్ రెడ్డి కాలనీ వైపు వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్ళవలసి వస్తుంది. అక్కడ చెత్తాచెదారం వేయడం వలన ఈగలకు దోమలకు కీటకాలకు ఆవాసంగా మారుతున్నాయి. అక్కడ చెత్త వేయడం వలన వీధి కుక్కలు ఆ చెత్తను గుంజి రోడ్డు మొత్తం చేసి రోడంతా కంపుగా మారుస్తున్నాయి. అక్కడ చెత్త వేయరాదని బ్యానర్ కట్టిన అదేమీ పట్టనట్లు ప్రజలు చెత్త వేసేవారు వేస్తూనే ఉన్నారు. జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటోలు ఉన్నా వాటిలో వేయకుండా అక్కడ రోడ్డుపై వేస్తున్నారు. అక్కడ చెత్త వేయకుండా జిహెచ్ఎంసి అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని వెంకట్ రెడ్డి కాలనీవాసులు కోరుచున్నారు. ఇప్పటికైనా అక్కడ నివసించే ప్రజలు బండ్లపై వెళ్ళుతూ పారేస్తున్న వారు జిహెచ్ఎంసి అధికారులు తగిన చర్య తీసుకుని అక్కడ చెత్త వేసే వారిపై జరిమానా విధించాలని లేదా వారిపై కేసులు నమోదు చేయాలని కాలనీవాసులు అధికారులను కోరుచున్నారు. అక్కడ పరిశుభ్రంగా ఉంచాలని వెంకట్ రెడ్డి కాలనీ లింగంపల్లి గ్రామ కాలనీవాసులు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు,కృష్ణారెడ్డి, నీలి జ్ఞానేశ్వర్,ఉమేష్, కృష్ణ ముదిరాజ్,ప్రశాంత్, బుచ్చిరెడ్డి,వెంకట్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అత్కూర్ పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్



**తాండూర్ ఆగస్టు 2 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం అత్కూర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలను తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడుబడిన భవనాలలోకి విద్యార్థులను తీసుకెళ్లరాదని అక్కడి ఉపాధ్యాయులను ఆదేశించారు. నూతనంగా నిర్మించిన తరగతి గదులను విద్యార్థుల బోధనకు వినియోగించాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజనంను పరిశీలించిన సబ్ కలెక్టర్ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించిలాని ఆదేశించారు. సబ్ కలెక్టర్ తో పాటు మండల విద్యాధికారి, స్థానిక ఉపాధ్యాయులు ఉన్నారు.

## నరసింహ స్వామి గుడి నిర్మాణానికి విరాళం



**దోమ ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని గుండాల్ గ్రామంలో నరసింహస్వామి టెంపుల్ నిర్మాణంకు గ్రామస్తులైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి ప్రభాకర్ రెడ్డి 10,000 విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓటర్ బాలప్ప, చాకలి దస్తయ్య, దస్తయ్య,అంజయ్య,మొగులయ్య, బాలరాజ్, గుడిష అంజయ్య, మంగలి రాములు,బోయిని పెద్ద సాయప్ప, మాల వెంకటేష్, కురువ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ నిబంధనలు ఉల్లంఘించాడని మరోసారి కేసు నమోదు

– నిందితుడిని పరిగి జైలుకు తరలింపు



**తాండూర్ ఆగస్టు 2 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి విజయ భాస్కర్ గౌడ్ ఆదేశానుసారం ఎఈఎస్ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో శనివారం రోజు జిల్లా టాస్క్ పోర్స్ బృందం, తాండూర్ ఎక్సైజ్ శాఖ అధికారులు ముకుమ్మడిగా నీలిగడ్డ తండా లో తనిఖీ చేయగా ఇదివరకు నాటు సారా విక్రయిస్తూ పట్టుబడి బెయిల్ పై విడుదలైన వ్యక్తి రాథోడ్ రవీందర్ తండ్రి రాథోడ్ లక్ష్మన్ అనే వ్యక్తిని మరల నాటుసార విక్రయిస్తున్నట్లు గుర్తించామని తాండూరు ఇంచార్జి ఎక్సైజ్ సీఐ ఆదిశేష రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నాటు సారా విక్రయిస్తూ పట్టుబడడంతో కొన్ని శరతులపై పెద్దేముల్ తహశీల్దార్ వెంకటేష్ ప్రసాద్ రూ 50,000 జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. బెయిల్ పై వచ్చిన కూడా ప్రవర్తనలో ఏమి మార్పు రాకపోవడంతో తహసీల్దార్ అరెస్ట్ వారెంట్ జారీ చేసినందున పరిగి సబ్ జైలు కు తరలించినట్టు వెల్లడించారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

**దోమ ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని గుండాల్



గ్రామంలో గ్రామస్తులైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి వారి తండ్రిగారైన పట్లోళ్ల వీరారెడ్డి స్మారకార్ధం ఎంపీపీఎస్ గుండాల పాఠశాలకు 20 వేలు విలువగల సౌండ్ సిస్టం ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తా

: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 2(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు మరియు బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. చర్చ్ గాగిల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు రంజిత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గురుకుల విద్యార్థినులు

జగిత్యాల టౌన్, ఆగస్టు 2,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది, ఆగస్టు 3,4 వ తేదీల్లో హన్మకొండలోని జవహర్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా కేంద్రంలోని



తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎంపికయ్యారు. అందులో అండర్ 20 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో బి. అక్షిత ప్రథమ స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో టి. పూజ ప్రథమ స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో ఎం. సాత్వికాంజలి ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. వీరు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబర్చాలని కళాశాల ప్రిన్సిపాల్ గునుక శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ హరిరామ్ లావుడ్యా, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ముత్తయ్య రెడ్డి, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది తోటి విద్యార్థినులు అభినందనలు తెలిపారు.

## మన గ్రోమోర్ ఎరువుల దుకాణంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

జగిత్యాల,ఆగస్టు 2, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఐఏఎస్ ఎరువుల విక్రయాలకు సంబంధించినన రికార్డులను పరిశీలించారు. ఎరువుల దుకాణం ముందు సూచిక బోర్డు తప్పనిసరి ఉంచాలని, సూచిక బోర్డుపై ఎరువులు మందులు విత్తనాలు ధరల పట్టిక లో



ధరలు రాయాలని, రైతులకు సరైన ధరలకు అమ్మాలని సూచించారు. అదే విధంగా రైతులకు ఎరువులు విత్తనాలు నాణ్యతమైనవి అందించాలని, కాలం చెల్లిన ( ఎక్స్ పైర్ ) మందులను రైతులకు అమ్మ రాదుని పేర్కొన్నారు. ఎరువులు స్ప్రే మందులు సరైన ధరలకు అమ్మాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులతో ఒక ఎకరానికి ఎంత ఎరువులు వేస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత మైన మందులు ఇస్తున్నారా. అడిగి తెలుసుకున్నారు. దుకాణదారు యజమానులకు రైతులకు నాణ్యతలేని ఎరువులు మందులు విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పొలంలో నాట్లు వేస్తున్న మహిళలతో ముచ్చటించిన మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల, ఆగస్టు 2,(ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో శనివారం రోజున పొలంలో నాట్లు వేస్తున్న మహిళలతో ముచ్చటించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.



ఈ సందర్భంగా అక్కడున్న మహిళలు మాట్లాడుతూ పొలాలకు నీరు ఇవ్వలేని పరిస్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని,విత్తనాలు ఎరువులు కూడా సరియైన సమయం లో ఇవ్వక రైతులను గోస పెడుతుందని అన్నారు.కేసీఆర్ హయాంలో రైతులను రాజు చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కన్నీళ్లు పెట్టిస్తుందని,మళ్ళీ కేసీఆర్ వస్తేనే మాలాంటోళ్ల బతుకులు బాగుపడతాయని అక్కడున్న మహిళలు అన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థిని...

సుల్తానాబాద్, ఆగస్టు 02 ( ప్రజా జ్యోతి ) :
రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల యజమాన్యం పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననుంది. జులై 19న రామగుండంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో 14 సంవత్సరాల బాలికల విభాగంలో కె శ్రీనిధి 60 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయింది. రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థినిని



పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థిని ఈనెల 3వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహం -సనాతన ధర్మ సారాన్ని ప్రతిబింబించే శాశ్వత బంధం

- ప్రొఫెసర్ డా. గంప విజయ్‌కుమార్
- ఐ.పీ.జి.ఏ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత.
- నేడే ఫ్రెండ్ షిప్ డే
- "వసుధైవ కుటుంబకం - స్నేహం యొక్క విశ్వసారం"
- "స్నేహం అనేది రెండు హృదయాలు ఒకే ధర్మస్వరంలో తాళం కలపడం"
- "సనాతన స్నేహం -భౌతికాన్ని దాటి ఆధ్యాత్మికాన్ని తాకే బంధం"
- "స్నేహం - హృదయాల మధ్య పులకరించే ఆధ్యాత్మిక వంతెన"

జగిత్యాల, ఆగస్ట్02, ప్రజాజ్యోతి

మనిషి జన్మతోపాటు స్నేహం అనే బంధం కూడా అస్తిత్వం పొందింది. మన శ్వాస మన శరీరాన్ని విడిచిపెట్టే వరకు స్నేహం అనే అనుబంధం మన జీవన గమ్యాన్ని, ఆత్మవికాసాన్ని, ధర్మానుసరణను ప్రభావితం చేస్తూనే ఉంటుంది. ఆధునిక ప్రపంచం ఆగస్టు మొదటి ఆదివారం "ఫ్రెండ్‌షిప్ డే"గా పాశ్చాత్య సంప్రదాయాన్ని అనుసరిస్తూ జరుపుకుంటున్నా, మన భారతీయ సనాతన సంస్కృతిలో స్నేహానికి సమయపరిమితి లేదుబీ అది ఒక రోజుతో మొదలై ముగిసే ఉత్సవం కాదుబీ అది ఆత్మల మధ్య శాశ్వత యాత్ర. సనాతన ధర్మం స్నేహాన్ని భౌతిక అనుబంధం కాకుండా ఆధ్యాత్మిక సంబంధంగా చూడమని ఉపదేశిస్తుంది. మహాభారతంలో కృష్ణుడు %–% అర్జునుడి మధ్య ఉన్న స్నేహం దానికి సాక్ష్యం. కృష్ణుడు అర్జునునికి కేవలం మిత్రుడు మాత్రమే కాదుబీ అతను గురువు, సలహాదారు, మార్గదర్శకుడు, రక్షకుడు, ధర్మరక్షకుడు. అర్జునుడు మానసిక సంక్షోభంలో పడినప్పుడు కృష్ణుడు అతనికి గీతా ఉపదేశం చేసి కర్తవ్యాన్ని గుర్తుచేశాడు. ఇది చూపించేది ఏమిటంటే, నిజమైన స్నేహితుడు మన బలహీనతలను తెలుసుకుని,మనంవిరమించబోయే క్షణంలో మనకు ధైర్యం ఇచ్చేవాడు, మన కర్తవ్యాన్ని గుర్తుచేసేవాడు స్నేహితుడు
సనాతన ధర్మంలో స్నేహం కేవలం సమాన వయస్సు గల వారితోనే కాదుబీ వయస్సు, స్థానం, జాతి, లింగం, మతం లాంటి భేదాలకు అతీతంగా ఉంటుంది. రామాయణంలో రాముడు %–% సుగ్రీవుడి స్నేహం, భిన్నజాతి రాజులు, విభిన్న స్థితిగతులు ఉన్నా, ధర్మరక్షణ కోసం కలిసిన ఉదాహరణ. రాముడువనవాసంలో ఉన్నప్పుడు, సుగ్రీవుడు తన రాజ్యాన్ని కోల్పోయి బాధలో ఉన్నప్పుడు, వారు పరస్పర సహాయం చేసుకున్నారు. రాముడు సుగ్రీవుని వాలి నుండి విముక్తి చేయగా, సుగ్రీవుడు సీతమ్మను వెతికే యాత్రలో రాముడికి సహాయం చేశాడు. ఇది స్నేహం యొక్క ఆత్మ %–% పరస్పర సహకారం, కృతజ్ఞత, విశ్వాసం. మహాభారతం మనకు స్నేహం యొక్క రెండు వైపుల్నీ చూపిస్తుంది %–% ధర్మమార్గ స్నేహం, అధర్మమార్గ స్నేహం. కృష్ణుడు %–% అర్జునుడు ధర్మస్నేహానికి ప్రతీక అయితే, శకుని %–% దుర్యోధనుడు అధర్మస్నేహానికి ప్రతీక. అధర్మస్నేహం కేవలం అనైతిక ప్రయోజనాల కోసం, దురుద్దేశాలతో ఏర్పడుతుంది. శకుని తన స్వార్థం కోసం దుర్యోధనుని ప్రేరేపించి, కౌరవ%–%పాండవ యుద్ధానికి దారితీసాడు. ఇది మనకు నేర్పేది ఏమిటంటే, మనం ఎవరిని స్నేహితులుగాఎంచుకుంటామన్నది మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కాబట్టి స్నేహం ఎప్పుడూ ధర్మానికి అనుగుణంగా ఉండాలి. వేదాలు, ఉపనిషత్తులు స్నేహాన్ని విశ్వసహోదరత్వం దిశగా చూడమని బోధిస్తాయి. "సహనావవతు, సహనౌభునక్తు, సహవీర్యం కరవావహై" వంటి శాంతిమంత్రాలు మనం కలసి రక్షించుకోవాలి, కలసి ఆహారం పంచుకోవాలి, కలసి శక్తిని సమకూర్చుకోవాలని చెబుతున్నాయి. ఇది స్నేహం కేవలం ఇద్దరి మధ్యే కాదు, సమాజమంతటికీ విస్తరించవచ్చని సాక్ష్యం. "వసుధైవ కుటుంబకం" భావన కూడా ఇదే సూచిస్తుంది ‒ భూగోళమంతా ఒకే కుటుంబమని, అందరితో స్నేహభావంతో ఉండాలని.
ప్రస్తుత కాలంలో స్నేహం అనే పదం చాలా తేలికగా ఉపయోగించబడుతోంది. సోషల్ మీడియా యుగంలో వందల, వేలమంది ఫ్రెండ్స్ లిస్టులో ఉండవచ్చు కానీ, ఆ లిస్టులో ఎవరైనా మన కష్టసమయంలో మన పక్కన నిలబడతారా అన్నది ప్రశ్న. నిజమైన స్నేహం అంటే కష్టకాలంలో మనతో ఉండటం, తప్పు దారిలో వెళ్తే అడ్డుకోవడం, సుఖంలో గర్వం కాకుండా వినయం గుర్తుచేయడం. భగవద్గీతలో కృష్ణుడు అర్జునునితో "సుహృదం సర్వభూతానాం" అని చెప్పాడు. ఇది స్నేహం కేవలం ఒకరితో కాదు, సర్వలోకానికి మనసు విప్పడం అని అర్థం. ఈ ఆలోచన మన సమాజంలో వ్యాపిస్తే, ద్వేషం, విభజన, హింస తక్కువవుతాయి.
కృష్ణుణ్ణి కలవడానికి పాత బట్టలు, పొడిపోవు అవలకట్టిన బియ్యంతో వెళ్లినా, కృష్ణుడు అతన్ని ఆలింగనం చేసి గౌరవించాడు. ఇది చూపేది ఏమిటంటే, నిజమైన స్నేహానికి ఆస్తి, స్థానం, రూపం అవసరం లేదుబీ ఆత్మీయతే ముఖ్యం. ప్రపంచీకరణతో స్నేహం కూడా వ్యాపార ధోరణిలోకి జారిపోకుండా జాగ్రత్తపడాలి. "స్నేహం" అనే మాటను ఉపయోగించి మోసం





ఫ్రెండ్‌షిప్ డే ఒక పాశ్చాత్య సంప్రదాయం అయినప్పటికీ, దీన్ని మనం సనాతన ధర్మ సూత్రాల ప్రకారం అర్థం చేసుకోవాలి. ఈ రోజున పూలు, బహుమతులు, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టడం కన్నా, మన స్నేహితునిజీవనప్రయాణంలో ధర్మమార్గంలో నడిపించే సంకల్పం చేయాలి. చిన్నపిల్లలకు, యువతకు స్నేహం అంటే కేవలం సరదా కాదు, అది జీవితానికి బలం ఇచ్చేఆధ్యాత్మిక బంధం అని నేర్పాలి. మన పూర్వీకులు స్నేహాన్ని దేవతాస్థాయికి చేర్చారు. ఉదాహరణకు, కృష్ణుడు %–% సుదాముడు స్నేహం, దారిద్ర్యం, సంపద అనే భేదాలను దాటి, పరస్పర ప్రేమ, గౌరవంతో నిలిచింది. సుదాముడు
చేయడం, స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం, స్నేహం పేరుతో తప్పుదోవ పట్టించడం %–% ఇవి సమాజానికి ముప్పు. కాబట్టి ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగ మనమందరం ప్రతిజ్ఞ చేయాలి ‒ మన స్నేహం ఎప్పుడూ సత్యధర్మ మార్గంలోనే కొనసాగాలని, కష్టసమయంలో కూడా నమ్మకాన్ని వదలకూడదని. మన సనాతన ధర్మం స్నేహాన్ని కాలానికి, ప్రదేశానికి, పరిస్థితులకు అతీతంగా నిలబెట్టే శక్తిగా చూసింది. ఈ భావనను మనం హృదయంలో నిలుపుకుంటే, ఫ్రెండ్‌షిప్ డే ఒక పాశ్చాత్య ఫ్యాషన్ కాకుండా, మన జీవితాలను మార్చే ఆధ్యాత్మిక పండుగగా మారుతుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల అర్బన్, ఆగస్టు02, (ప్రజాజ్యోతి)

జగిత్యాల రూరల్ మండలం వంజర పల్లి గ్రామంలో శనివారం రోజు నర్సింగాపూర్ వంజరపల్లి వెల్దుర్తి గొల్లపల్లి తిమ్మాపూర్ జాబితాపూర్ గ్రామాల ముఖ్య కార్యకర్తలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు బిఆర్ఎస్ సైనికులందరూ సమన్వయంతో పని చేసి ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురువేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్



రావు పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ లు రజిత గంగాధర్ బుర్ర ప్రవీణ్ గౌడ్ నాయకులు కమలాకర్ రావు మల్లేష్ గౌడ్ చిత్తారి శ్రీనివాస్ గంగారెడ్డి శ్రీనివాస్ మహేష్ రవి ధర్మయ్య దశరథం గంగమల్లు రామ కిషన్ విజయ్ మహేష్ గౌడ్ జలంధర్ రాజు హరీష్ అది రెడ్డి మహేష్ మధు లక్ష్మణ్ అనిల్ సురేష్ గంగారెడ్డి లక్ష్మీ రాజం మల్లయ్య తిరుపతి ప్రశాంత్ వెంకటేష్ రాజు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవం

రామడుగు,ఆగస్టు2, (ప్రజా జ్యోతి)

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో, రామడుగు మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ మొదటి ఆరు నెలలు తప్పకుండా పుట్టిన పాపకు తల్లిపాలే పట్టించాలని అన్నారు. అలాగే గర్భవతులకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వామి,వివో ఏలు,ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత...

రామడుగు,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)

రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన బాలసాని తిరుపతి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా



కుటుంబ కుటుంబానికి చేయూతగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, బొమ్మర వేణి రాజు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. నిరుపేద నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరశురాం గౌడ్,మధు,కొమురయ్య గౌడ్,రేండ్ల మల్లేశం,వీరేశం గౌడ్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసం రూ. 71 లక్షల కోట్ల వ్యయం

### కేంద్ర మంత్రి బండి సంజయ్

చొప్పదండి, ఆగస్టు 1(ప్రజా జ్యోతి):

దేశంలో రైతుల సంక్షేమం కోసం 11 సంవత్సరాల లో రు. 71 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఇంకా రైతులకు




అనేక సంక్షేమ పథకాలు చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. చొప్పదండిలో శనివారం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ ప్రారంభించారు. తాను ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొన్నప్పుడు విద్యార్థుల కష్టాలు చూసి వారికి సైకిల్ లు ఇవ్వాలనే ఆలోచన వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చదువుకోవాలని, క్వాలిఫై ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో తక్కువ జీతాలతో విద్యార్హతలు లేనివారితో విద్యాబోధన చేస్తారని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి చదివిస్తున్న తల్లిదండ్రులకు గౌరవం తేవాలని సూచించారు. ఇప్పుడు తల దించుకొని చదివితే జీవితాంతం తల ఎత్తుకొని బతుకవచ్చని, బాగా చదవాలని ఇంటర్మీడియట్లో స్కూటీలు ఇవ్వాలనే ఆలోచన ఉందని తెలిపారు. కలెక్టర్ పమేల సత్పతి మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో 20,000 సైకిల్ లు విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్న దృశ్య విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉజ్వల భవిష్యత్తు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ సునీల్ రావు, జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎన్ వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు చేపూరి సత్యనారాయణ, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బత్తిని ప్రశాంత్, తాహసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## వరి నాట్లు వేసిన సెయింట్ జార్జ్ విద్యార్థులు

కరీంనగర్ రూరల్, ఆగస్టు 02 ,ప్రజాజ్యోతి:
క్షేత్ర పర్యటనలో భాగంగా రేకుర్తిలోని సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ విద్యార్థులు శనివారం వ్యవసాయ భూమిలో వరి నాట్లు వేశారు, వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు అధ్యాపక బృంద తెలియజేశారు,ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో భాగంగా క్షేత్ర పర్యటనలు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులకు తొలి దశలోనే విలువలు తెలుసుకుంటారని తెలిపారు, అనంతరం ఇంచార్జ్ సంగీతను చైర్మన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు,



## నిరుపేద మహిళ అంతక్రియలకు ఆర్థిక సహాయం చేసిన తాళ్ళపల్లి మనోజ్ గౌడ్

సుల్తానాబాద్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండలం నిరుకుల్ల గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన ఉయ్యాల శంకరమ్మ అనారోగ్యంతో మరణించగా అక్కడి స్థానిక తెరాస నాయకులు బూరుగు వీరన్న గౌడ్ సంప్రదించగా స్పందించి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ దహన సంస్కారాలకు 2000/- ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ ఆపద ఉన్నదంటే చాలు తన వంతుగా సహాయక సహారాలు అందించడం జరుగుతుందని
గ్రామం లో స్థానిక నాయకుల ద్వారా గత 6 ఏళ్లుగా నిరుపేదలకు పెళ్లి, విద్యా ,వైద్యం, క్రీడలు, నిరుపేద ప్రజలకి సహాయ సహకారాలను తాళ్ల పెల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందని పేర్కొన్నారు



# ఈనెల 6న వంటలు బంద్.. ఎంఈఓ కు సమ్మె నోటీసు అందజేత

## వంట కార్మికులను తొలగించకుండా ఉత్తర్వులు జారీ చేయాలి: విజయలక్ష్మి

పాలేరు ఆర్సీ ఆగస్టు02 ప్రజా జ్యోతి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 6 వ తేదీన వంటలు బంద్ చేసి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వంట కార్మికులు తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. ఈ మేరకు శనివారం కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామికి కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఎంఈఓ తో సమావేశమై మండలంలో వంట కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన



దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో వంట కార్మికురాలుపై హెచ్ఎం ఆరోపణలు చేయడంతో కార్మికురాలతో మాట్లాడి ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ను డిమాండ్ చేశారు.

ఈశ్వర మాదారం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను ఎలాంటి కారణాలు లేకుండా తొలగించారని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులను రాజకీయా ఇతరత్రా కారణాలవల్ల తొలగిస్తున్నారని అలా తొలగించకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంఘం మండల అధ్యక్షురాలు నెల్లూరు కోటమ్మను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి గుండెపంగు మల్లేష్, సంఘం మండల కార్యదర్శి మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు.

## ముర్రుపాలతో బిడ్డకు అమృతంతో సమానం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి

కల్లూరు ఆగస్టు02(ప్రజా జ్యోతి): బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు త్రాగించితే కలిగే ప్రయోజనాలు, విశిష్టత గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. శనివారం హనుమ తండా, చినియా



తండా అంగన్వాడి కేంద్రాల పరిధిలో ర్యాలీ నిర్వహించిన,అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ ముర్రుపాలు అమృతంతో సమానమని, బిడ్డ పుట్టిన వెంటనే ఆలస్యం చేయకుండా అందించినట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డను అందించినట్లు అవుతుందన్నారు. తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అని, ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. గర్భిణీగా నమోదైన దగ్గరనుంచి ముర్రు పాలు, తల్లిపాలపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీలకు సామూహిక సీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అచ్చమ్మ, ప్రేమా భాయి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ వితరణ చేసిన భీమిరెడ్డి నాగిరెడ్డి

సత్తుపల్లి ఆగస్టు02(ప్రజా జ్యోతి). సేవ చేయాలని తపన ఉంటే ఏదో ఒక రూపంలో చేసే అవకాశాలు చాలా ఉంటాయి. తాను పాఠాలు చెప్పిన పాఠశాలకు తన పదవీ విరమణ



సందర్భంగా ఏదో ఒకటి చేయాలని ఆలోచనలతో,విద్యార్థులకు ఉపయోగపడేలా, తాను చేసిన సేవ అద్భుతం. మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భీమిరెడ్డి నాగిరెడ్డి అనే ఉపాధ్యాయుడు గణిత బోధన బోధించేవారు. గత నెల 31న ఆయన పదవీ విరమణ కావడంతో, శనివారం అదే పాఠశాలలో రూ..31 వేల విలువచేసే లెన్నోవా కంప్యూటర్ ను పాఠశాలకి బహుమతిగా అందజేశారు. పాఠశాలలో ఉన్న 80 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ అందరికీ అందజేసి తన సేవా కార్యక్రమాన్ని నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, పిల్లలు ప్లాస్టిక్ బాటిల్ లో మంచినీరు తెచ్చుకుంటున్నారని, దానివలన భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు ఉన్నందువల్ల వారందరికీ స్టీల్ బాటిల్స్ ను అందజేశారు. పనిచేసిన పాఠశాలలోనే వారికి సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## ప్రమాదకరంగా ఉంది.. అధికారులు పట్టించుకోండి


సత్తుపల్లి ఆగస్టు02(ప్రజా జ్యోతి): సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ముఖ ద్వారంలో ఎలక్ట్రిక్ వైర్లు కనెక్షన్



ఇచ్చేందుకు రెండు సిమెంట్ పోల్స్ తో ఐరన్ నిచ్చెన ద్వారా ఏర్పాటు చేశారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ క్రమంలో,భారీ వాహనాలతో రాకపోకలు సాగించడంతో దానికి తగిలి, పూర్తిగా వంగిపోయి,రేపోమాపో కూలిపోయే పరిస్థితి ఉంది. నిత్యం వందలాది మంది అటువైపు వస్తూ పోతూ ఉంటారు. ప్రసూతి వైద్యశాల అటు ఉండటంతో చిన్నారులు ఎక్కువగా తిరుగుతూ ఉంటారు. అధికారులు పట్టించుకోని దానిని మరలా నిర్మించటమా, పూర్తిగా తీసివేయటమా చేస్తే తప్ప ఎవరి మీద అయినా పడితే ప్రాణాలైనా పోయే పరిస్థితి ఉంటుంది. అది కూలిపోయే పరిస్థితి వచ్చి,ఇన్ని రోజులు అవుతున్నా అధికారులు చూసి చూడనట్టు ఉండటం విశేషంగా ఉంది. రాకపోకలు సాగించే పేషెంట్లు భయంతో, చూసుకుంటూ, నడవవలసి వస్తుంది.

## మట్టా కుటుంబానికి ఎమ్మెల్యే రాగమయి పరామర్శ

సత్తుపల్లి ఆగస్టు02(ప్రజా జ్యోతి): పట్టణంలోని 4వ వార్డ్ లో గల మట్టా ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో



మృతి చెందారు. శనివారం ఆయన దిశదినకర్మ కావడంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. మృతికి కి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా,మిద్దె శ్రీను, సందీప్ గౌడ్, గోళ్ళ మూడి మధు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పాఠశాలకు బల్లలు,బీరువా పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి

### సింగరేణి ఆధ్వర్యంలో పాఠశాలకు పలు సామాగ్రి పంపిణీ

సత్తుపల్లి ఆగస్టు02(ప్రజా జ్యోతి): మండల పరిధిలో ని కిష్టారం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు సింగరేణి



సహకారం, సి.ఎస్.ఆర్ నిధులతో పాఠశాలకు బల్లలు,రాక్స్,బీరువాలు కుర్చీలు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలతో మంచిగా చదివి,భవిష్యత్తు సుస్థిరంగా ఉంచుకోవాలని అన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం వంటి పథకాలు సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏర్పడిన 18 నెలల్లోనే ఒక్కో ఎకరానికి రైతుకు 10 నుండి 20 వేల సన్న ధాన్యం పండించిన రైతుకు నేరుగా ఎకౌంట్లోనే జమయింది. అదేవిధంగా కాంగ్రెస్ ఇచ్చిన మాట



ప్రకారం ఉచిత విద్యుత్, అర్హత గల ప్రతి కుటుంబానికి నెలకు రూ..800 రూపాయల నుండి 1000 రూపాయల వరకు ఆదా అవుతున్నది. ఫ్రీ బస్ మహిళలు చక్కగా ఉపయోగించు కుంటున్నారు అని,ప్రతి ఇంటికి కచ్చితంగా సంక్షేమ పథకం అందుతుందని నిర్భయంగా చెప్పగలిగేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడత వచ్చినాయి స్లాబ్ లెవెల్ వరకు నిర్మాణం జరుగుతుందని, ఇంకా 2,3,4 విడతలలో అర్హత గల ప్రతి ఒక్కరికి అందిస్తానని పూర్తి హామీ ఇచ్చారు.

రేషన్ కార్డు విషయంలో పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించామని, ఒక్కో మనిషికి 6 కేజీలు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. సోషల్ మీడియాలో సంక్షేమ పథకాలు అందటం లేదని ప్రచారం చేసే వాళ్లకు కూడా సంక్షేమ అందుతూనే ఉన్నదని వారు తెలుసుకోవాలని సూచించారు. కిష్టారం గ్రామంలో గల అంబేద్కర్ నగర్ సైలో బంకర్ వలన ఇబ్బంది పడుతున్న విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లాను అని, ఎంత భూమి కావలసి వస్తుంది, సుమారు 150 కోట్ల ప్రాజెక్ట్ కొంచెం టైం తీసుకుని ఆ గ్రామస్తులకు న్యాయం చేద్దామని హామీ ఇవ్వడమే కాకుండా, కాంగ్రెస్ పాలనలో వారికి కచ్చితంగా న్యాయం చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పిఓ నరసింహారావు, ఎం ఈ ఓ నక్కా రాజేశ్వరరావు, ఐ ఎన్ టి యు సి కార్యదర్శి నరుకుల్ల అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,కాంగ్రెస్ నాయకులు,సింగరేణి సిబ్బంది ఉన్నారు.

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఫర్టిలైజర్ షాపులు

పినపాక, ఆగష్టు 02(ప్రజాజ్యోతి ): మండల వ్యాప్తంగా రైతులు పంటలు పెట్టుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు సిద్ధమవుతున్నారు. అయితే ఈ కీలక సమయంలో అర్హత లేని వ్యక్తులు నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ షాపులు,అలాగే లేబుల్ లేని నకిలీ ఎరువుల విక్రయాలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. సరైన నిఘా కొరవ ఆవడటంతో నకిలీ ఎరువులు యథేచ్ఛగా మార్కెట్ లోకి వస్తుండటం,వాటిని కొనుగోలు చేసి నష్టపోతామేమోనని రైతులు భయపడుతున్నారు. అనేక చోట్ల వ్యవసాయంపై సరైన అవగాహన లేని వ్యక్తులు ఫర్టిలైజర్ షాపులను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
ఫర్టిలైజర్ షాపు నిర్వహించేందుకు కొందరు అధికారులను మేనేజ్ చేసి సర్టిఫికెట్లు దొడ్డి దారిన సంపాదించుకొని దర్జాగా షాపులను నడిపిస్తున్నట్లు..?ఆరోపణలు సైతం వెలువెత్తుతున్నాయి.వీరు రైతులకు సరైన సలహాలు ఇవ్వకపోవడం,దేవుడెరుగు అధిక ధరలు రైతుల దగ్గర వసూలు చేస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారు. పంటలకు అవసరమైన ఎరువులకు బదులుగా నాసిరకం లేదా అధిక ధరలకు ఎరువులను అంటగట్టడం వంటివి చేస్తున్నారు. కొన్నిచోట్ల లైసెన్సులు లేకుండానే షాపులు నడుపుతున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.

### మార్కెట్లో లేబుల్ లేని ఎరువులు

రాజ్యమేలుతున్నాయి.వీటిపై ఉత్పత్తిదారుల వివరాలు,కూర్పు,గడువు తేదీ వంటి కీలక సమాచారం ఉండదు.దీనివల్ల రైతులు మోసపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది.ఇలాంటి ఎరువులను వాడటం వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లి దిగుబడులు తగ్గిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. నకిలీ ఎరువుల వాడకం వల్ల భూసారం దెబ్బతినే ప్రమాదం కూడా ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### జిల్లాలోకి అక్రమ మార్గాల్లో నకిలీ మందులు

అధికారులు,వ్యవసాయ నిపుణుల కళ్ళుగప్పి ,ఆంధ్రప్రదేశ్ వంటి ఇతర పొరుగు

**ప్రతి ఏటా కోట్ల రూపాయల నకిలీ విత్తనాల దందా జోరుగా సాగుతోంది. మండల వ్యాప్తంగా రైతులు పంటలు పెట్టుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు సిద్ధమవుతున్నారు. పుట్టగొడుగుల్ల వెలుస్తున్న ఫర్టిలైజర్ షాపులు. ప్రతి ఏటా కోట్ల రూపాయల నకిలీ విత్తనాల దందా జోరుగా సాగుతోంది.**

సరిహద్దు రాష్ట్రాల నుంచి నాసిరకం పురుగుమందులు జిల్లాలోకి అక్రమ మార్గాల్లో ప్రవేశిస్తున్నాయి.ముఖ్యంగా రాత్రి వేళల్లో సరిహద్దు చెక్పోస్టులను దాటి,మారుమూల గ్రామాలకు వీటిని తరలిస్తున్నారు.స్థానిక ఏజెంట్లు, కొంతమంది వ్యాపారులు ఈ ముఠాలతో చేతులు కలిపి, రైతులను మోసం చేస్తున్నారు.పేరుపొందిన కంపెనీల లేబుళ్లను నకిలీ సీసాలపై అతికించి, అడ్డగోలుగా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.తక్కువ ధరకే లభిస్తుండటంతో,రైతులు కూడా వీటిని కొనుగోలు చేసి నిండా మునుగుతున్నారు.

### లక్షాధికారులావుతున్న నకిలీ వ్యాపారులు

నకిలీ మందుల వ్యాపారం అక్రమంగా సాగుతున్నప్పటికీ, ఇదొక లాభసాటి వ్యాపారంగా మారింది.క్వింటాలుకు కేవలం కొన్ని వందల రూపాయలకు కొనుగోలు చేసే నాసిరకం మందులను,కొన్ని వేల రూపాయలకు అమ్ముకుంటూ వ్యాపారులు లక్షల్లో, కోట్లలో లాభాలు గడిస్తున్నారు.ఇంకొందరు అయితే ఏకంగా



సబ్ డీలర్ గా అవతారం ఎత్తి నకిలీ మందులను సిండికేట్ గా ఏర్పడి ఫర్టిలైజర్ షాపులకు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఒక్కో డీలర్ నెలకు లక్షల్లో టర్నోవర్ చేస్తున్నట్లు సమాచారం.పెద్ద డీలర్ల నుంచి చిన్న దుకాణాలకు,అక్కడి నుంచి గ్రామాల్లోని ఏజెంట్లకు ఈ నకిలీ మందులు చేరి,చివరికి అమాయక రైతు చేతికి చేరుతున్నాయి.

### నిఘా ఏది...?

అర్హత లేని షాపులు పుట్టగొడుగుల్లా జిల్లాను దాటి మండలం,గ్రామాల్లోకి ప్రవేశించాయి.దింతో నకిలీ ఎరువులపై వ్యవసాయ శాఖ అధికారుల నిఘా కొరవడిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.క్షేత్రస్థాయిలో తనిఖీలు తూ తూ మంత్రంగా తనిఖీలు చేపట్టడం,నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోకపోవడం వంటి కారణాలతో నకిలీ దందా పెరిగిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటలు వేసేందుకు సిద్ధమవుతున్న ఈ తరుణంలో నకిలీ ఎరువుల బెడద తమకు మరింత భారాన్ని మోపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## క్షణిక ఆవేశాలతో జీవితాన్ని పాడు చేసుకోవద్దు

### జడ్జి మారగాని శ్రీనివాస్

సత్తుపల్లి ఆగస్టు02(ప్రజా జ్యోతి): ఆలోచన లేకుండా,క్షణిక ఆవేశాలకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని 6వ జిల్లా అదనపు జడ్జి మారగాని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలోని సబ్ జైల్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు పోక్సో ఆక్ట్, ఎన్.డి.పి.ఎస్, వినియోగదారుల చట్టం, సమాచార చట్టంపై




ఖైదీలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిసి,తెలియక క్షణికా ఆవేశాలకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని, ప్రతి విషయంపై అవగాహన కలిగి,ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అనంతరం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి లావణ్య మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిడెంట్ కుటుంబ రాజు, న్యాయవాదులు నల్లగట్ల విజయకుమార్, బొర్రా వెంకటేశ్వరరావు కోర్టు సిబ్బంది,జైలు సిబ్బంది ఉన్నారు.

## ఐఎన్టియుసీ కోర్ కమిటీ సమావేశం

### -పలు అంశాలపై చర్చ


ఇల్లందు, ఆగస్ట్ 2, ప్రజాజ్యోతి: గోదావరిఖని క్లబ్ లో శనివారం ఐఎన్టియుసీ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మికుల పలు సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసీ సెక్రటరీ జనరల్, మినిమం వేజ్ కార్పొరేషన్ చైర్మన్ జనక్ ప్రసాద్



మాట్లాడుతూ సొంతింటి పథకం, మారు పేర్లు మార్చడం ఉద్యోగంలో ప్రమోషన్వాల్సి, పెరిక్స్ వంటి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. మెడికల్ బోర్డును సవరించడం, రెండు సంవత్సరాలు సర్వీస్ నుండి మెడికల్ బోర్డుకు అప్లై చేసిన ప్రతి కార్మికుడిని మెడికల్ ఇన్వాల్యుడేషన్ చేయాలని, అండర్ గ్రౌండ్ అన్ ఫిట్ అయిన కార్మికునికి సూటబుల్ జాబ్, ఏజ్ ప్రొటెక్షన్, మహిళలకు రక్షణ, ప్రమోషన్ పాలసీలు, నూతన సెక్యూరిటీ విధానం తొందరగా అమలు చేసేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కొత్తగా పారామెడికల్, సెక్యూరిటీ గార్డ్, క్లార్కల్ రిక్రూట్మెంట్ లతో పాటు అనేక రకాల విషయాలపై చర్చించి వాటిని యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు త్యాగరాజు, నరసింహారెడ్డి, ధర్మపురి, ఇల్లందు, కొత్తగూడెం, కార్పొరేట్, మణుగూరు ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు జె. వెంకటేశ్వర్లు, రజాక్, పితాంబరం, కృష్ణంరాజు లతో పాటు శ్రీరాంపూర్, భూపాలపల్లి లతో పాటు ఇతర ఏరియాల ఉపాధ్యక్షులు, కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వారోత్సవాల నేపథ్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు

టేకులపల్లి,ఆగష్టు02,ప్రజాజ్యోతి: మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో టేకులపల్లి లోని హై స్కూల్ ఎదురుగా పోలీసులు వచ్చిన ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్




ఆదేశాల మేరకు సీఐ బత్తుల సత్యనారాయణ, ఆధ్వర్యంలో ఎస్ఐ ఆలకుంట రాజేందర్ సిబ్బందితో కలిసి ముమ్మరం గా వాహన తనిఖీలు చేస్తూ రహదారిపై వస్తున్న ప్రతి యొక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనదారుల లైసెన్సులను పరిశీలించారు.వాహనదారుడు బయటకు వచ్చేటప్పుడు తమ వాహనంకు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట తీసుకోని రావాలని వాహనదారులకు పోలీసులుసూచించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలను అడిగి తెలుసుకొని ఆధార్ కార్డు,వాహన పత్రాలు పరిశీలించారు. ఈతనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి

మల్దకల్ ఆగస్టు02(ప్రజా జ్యోతి డివిజన్): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని





దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి మాట్లాడుతూ, పవిత్రమైన శ్రావణమాసంలో శనివారం ప్రత్యేకంగా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి కూడా పెద్ద ఎత్తున భక్తులు దేవాలయానికి వస్తున్నారని తెలిపారు. ఆలయ అర్చకులు మధుసూదనాచారి మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని ప్రతి ఒక్కరూ దర్శించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు రాయచూరు పట్టణానికి చెందిన దాసరయ్య,గోపాల్ రెడ్డి దంపతులు అన్నదానం ఏర్పాటు చేయగా ఈవో పూజలు నిర్వహించి దాతలను ఘనంగా సన్మానించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదనా చారి,రవి ,చంద్రశేఖర రావు,వాల్మీకి పూజారులు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలే శ్రేష్టమైనవి, ఆరోగ్యవంతమైనవి

### తల్లిపాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ

మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 2
తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైనవి ఆరోగ్యవంతమైన అని తల్లిపాలు తాగడం వల్ల బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంచుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం అన్నారు.



ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ సెంట్రల్ లో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆధునిక సమాజంలో తల్లులందరూ కాన్పు అయిన అరగంటలోపే బిడ్డకు తల్లి పాలు త్రాగించాలని తల్లిపాలు త్రాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు. కొందరు తల్లులు బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తమ అందం చెడిపోతుందని ఈ తరం తల్లులు అలా చేస్తున్నారు అని అన్నారు. ఉద్యోగరీత్యా కొందరు తల్లులు పిల్లలకు తల్లిపాలు ఇవ్వడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రైతు శాఖ సిబ్బంది శిశు సంక్షేమ శాఖ సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉంచాలని పిల్లలకు డబ్బా పాలు పోతుపాలు త్రాగించడం వల్ల వారి ఆరోగ్యం పాడవుతుందని వారు తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుంది క్యాన్సర్ రాకుండా నివారిస్తుందని కుటుంబ నియంత్రణ పద్ధతికి కూడా ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ రఫిక్. ప్రవీణ్ కుమార్.రాజగోపాల చారి. సుభాష్ చంద్ర. చక్రపాణి. రమేష్. ఎం సి హెచ్ సెంటర్ సూపర్వైజర్లు లిల్లీ రోజ్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసన్న. సోహన్. అభినయ్. అంగన్వాడి కార్యకర్తల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సాక్షిగా యూరియాపై తప్పుడు లెక్కలు

హైదరాబాద్,ఆగస్ట్2(ప్రజాజ్యోతి): పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటు-లో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రిగారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థితులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ గారికి కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల విభాగం రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల లేఖను జతపరిచి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు కేటాయింపుల ప్రకారం 6.60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా, కేంద్రం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, దీంతో రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాగారికి లేఖలు కూడా రాయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్ లాంటి వేదికలలో కూడా తప్పుడు లెక్కలు సమర్పించడం రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని, జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు లేఖలో కోరారు.

## ప్రజల్లో వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

సిద్దిపేట ప్రజాజ్యోతి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల కు ప్రజల్లో వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక బి ఆర్ ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఒకటవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేర్గు రాజు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధి ఒకటవ వార్డు లింగారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ లింగారెడ్డి పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటలు అర్థరహితమన్నారు. గ్రామంలో కుల సంఘాల అభివృద్ధి కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణం, హైమాస్ లైట్ల ఏర్పాటు, సీసీ రోడ్డు నిర్మాణం వంటి పనులు గ్రామానికి అవసరం లేదా అని ప్రశ్నించారు. పాఠశాలలో విద్యార్థులు తాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని ఇన్చార్జి హరికృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు హరికృష్ణ నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేటకు వస్తే...... 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వని స్థానిక ఎమ్మెల్యే అయిన హరీష్ రావు మీటింగ్ కు ముఖం లేకే రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వచ్చాయన్నారు. అలాగే గృహలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పేద



ప్రజలకు అందుతుందని గుర్తు చేశారు. ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు పొంతనలేని విమర్శలు మానుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సద్ది చంద్రం. కొలా పద్మకర్ రెడ్డి. పిన్నింటి రాజారెడ్డి. పోతుల లక్ష్మీనారాయణ మెరుగు హరికృష్ణ. చెప్యాలా శేఖర్.కోటగిరి రాజు. పి రమేష్. ప్రశాంత్. అఖిల్. బండి నరసింహులు. నాగరాజు. చెప్యాలా రవి. కిషన్. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి కేరాఫ్.. సిద్దిపేట మున్సిపాలిటీ

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్

సిద్దిపేట( ప్రజా జ్యోతి ): రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ని జిల్లా సిద్దిపేట మంత్రులను కాంగ్రెస్ పార్టీ



నాయకులను విమర్శిస్తే నాలుక చీరేస్తాం అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మండిపడ్డారు. సిద్దిపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వార్డులను సమానంగా చూస్తాం అని సిద్దిపేట పట్టణంలో వార్డుల్లో ఉన్న సమస్యలను సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో ఇంచార్జ్ మంత్రి వివేక్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు వచ్చేందుకు కృషి చేస్తాం అని అన్నారు. సిద్దిపేటలో మున్సిపల్ కౌన్సిల్ బిఆర్ఎస్ పెత్తనం ఉంది కదా అని మీ వార్డులకు తప్ప కాంగ్రెస్ కౌన్సిలర్ల వార్డులను అభివృద్ధి చేయడం లేదు అని అన్నారు. మీ వార్డులకు మునిసిపల్ నిధులు కేటాయించుకుంటూ కాంగ్రెస్ కౌన్సిలర్ల వార్డులకు వచ్చేసరికి ప్రభుత్వ నిధులు తెచ్చుకోవాలని చెప్పడం సబబు కాదు అని అన్నారు. సిద్దిపేట మునిసిపల్ లో అవినీతి తప్ప అభివృద్ధి జాడ కనిపించడం లేదు అని అన్నారు. అవినీతి కి కేరాఫ్ అడ్రస్ గా సిద్దిపేట మునిసిపాలిటీ కి గ్రహణం పట్టుకుంది అని అన్నారు. మునిసిపల్ లో అభివృద్ధి పేరిట అవినీతి ఎలా చేయాలో రాజనర్సు చూసి నేర్చుకోవాలి అని అన్నారు. మునిసిపల్ లో అవినీతికి పాల్పడుతున్నారని స్వయంగా మీ కౌన్సిలర్లు చెబుతున్నారు అని దీనిపై ఏం సమాధానం చెప్తారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై జంగిటి కనకరాజు చేసిన వ్యాఖ్యలు అన్ని అబద్ధాలు అని అన్నారు. రేషన్ కార్డులు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఇప్పుడు కూడా ఇస్తుంది సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నది అని అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అవినీతిలో అంతులేకుండా పెరిగిపోయింది అని అన్నారు. సిద్దిపేట మునిసిపల్ అవినీతిపై త్వరలోనే ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తాం అని అన్నారు. త్వరలోనే నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధికి నిధులు తీసుకువస్తాం అని అన్నారు. అంతేకానీ రాజకీయంగా లబ్ధి పొందడానికి టిఆర్ఎస్ పార్టీ తన ఉనికిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ నాయకులపై లేనిపోని విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మా ఇంచార్జ్ పూజల హరికృష్ణ విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్తాం అని ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు. గాయాజుద్దీన్. హర్షద్. బాబా. ఫయాజ్. నికిల్. చోటు. గణేష్. శివ వర్షిత్ స్నేహిత్ పాల్గొన్నారు

## వైద్యుల నిర్లక్ష్యంతోనే వ్యక్తి మృతి

### కల్వకుర్తి వెంకటరమణ హాస్పిటల్ లో బంధువులు ఆందోళన

కల్వకుర్తి, ఆగస్టు ( ప్రజా జ్యోతి): కల్వకుర్తి పట్టణంలోని వెంకటరమణ ఆసుపత్రి ముందు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. సాయంత్రం వెలుగులోకి వచ్చిన విషయం కుటుంబ





సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సాబేర్ అనే వ్యక్తి భరించలేని ఛాతీ నొప్పితో శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఆసుపత్రికి వెళ్లాడు. డ్యూటీ డాక్టర్లు అతణ్ణి పరీక్షించి, ఈసీజీ తీసి, కొన్ని మందులు ఇచ్చి ఇంటికి పంపించారు అని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే సాబేర్ కుప్పకూలిపోవడంతో మళ్లీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సాబేర్ గుండెపోటుతో మరణించాడని డాక్టర్ నిర్ధారించారు. ఈసీజీ తీసినప్పుడు సమస్య ఉంది అని చెప్పి ఉంటే మేము మెరుగైన వైద్యం కోసం వెళ్లే వాళ్ళమని వైద్యుల నిర్లక్ష్యం వల్లనే సాబేర్ మృతి చెందుంటాడని మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆసుపత్రిలో మృతుడి బంధువులు పెద్ద ఎత్తున ఆందోళన దిగారు.

## బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

మొదటిపేజీ తరువాయి..

బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. దిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటు-oదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని



అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను ఎంఐఎం పార్టీ హరిస్తోందని, కాంగ్రెస్ కాలరాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలు పోరాడాల్సిన అవసరముందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీఅని, బీఆర్ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు. రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారని, డిక్లరేషన్ల పేరిట అనేక హామీలిచ్చారన్నారు. రేవంత్ రెడ్డిని అర్థం చేసుకోలేకపోయామనీ, మోస పోయామని ప్రజలు అనుకుంటున్నారని ఈటల అన్నారు. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా..'మోసం చేసిన కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు. ఫీ రియాంబర్స్ మెంట్ లేక పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాత పద్ధతుల్లో ఫీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేకపోతే సీఎం నీ భరతం పడతామని హెచ్చరికలు ఇస్తున్నాం. ఎన్ని హామీలున్నాయో గుర్తుందా రేవంత్ రెడ్డి..?. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేసిన రేవంత్ రెడ్డి, ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కు చట్ట బద్ధత ఉంటదా..?. రిజర్వేషన్లపై మొట్టమొదటి కమిషన్ వేసిన రాష్ట్రం తమిళనాడు. చట్ట బద్దంగా 9వ షెడ్యూల్ ల్లో చేర్చుకొని రిజర్వేషన్లను సాధించుకున్న తొలి రాష్ట్రం తమిళనాడుఢిల్లీకి వెళ్ళి రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు, బీజేపీపై నెపం వేసే కుట్రలు చేస్తున్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి. ఆర్టికల్ 340, కమిషన్ ఎంక్వారి 1942 ప్రకారం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్ళాలి. బీసీలను మోసం చేసే కుట్రలు రేవంత్ రెడ్డి మానుకోవాలి. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఏం ఇచ్చారు..? ఏం శాఖలు ఇచ్చారో చెప్పాలి. బీ ఆర్ ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్ లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతామని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల్లో బిసిలను ఎందుకు విమర్శించారని మండిపడ్డారు. అవకాశం ఉన్నచోట ఇవ్వకుండా కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందన్నారు. దీనిని బిసిలు నమ్మరని అన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం

మొదటిపేజీ తరువాయి..

ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్య్రం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయినప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా



సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయి, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967